


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States




సంపుటి : 23 | సంచిక : 215 | ది. 30-10-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## గవర్నర్ దంపతులకు "దీపావళి" శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి దంపతులు





**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్ భవన్ కు వెళ్లి కలిశారు. తన సతీమణి భువనేశ్వరితో కలిసి రాజ్ భవన్ కు వెళ్లిన చంద్రబాబు..గవర్నర్ దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల అస్వస్థకు గురైన గవర్నర్ సతీమణి సమీరా నజీర్ ఆరోగ్య పరిస్థితిని గురించి సీఎం చంద్రబాబు, భువనేశ్వరి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పీఎం స్వా నిధి లో రాష్ట్ర స్థాయిలో 38 అవార్డులు

- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీఎం స్వా నిధి పథకం అమలు
- రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం
- పీఎం స్వా నిధి పథకాన్ని డ్వాక్రా సంఘాలు, చిరువ్యాపారులు వినియోగించుకోవాలి
- ఈ పథకంలో బ్యాంకుల నుంచి 7 శాతం సబ్సిడీ అందిస్తున్నాం
- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ







**విజయవాడ, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** పేదలంతా పీఎం స్వా నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పి. నారాయణ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీఎం స్వానిధి పథకం రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో మంగళవారం మంత్రి నారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎక్కువ అవార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కోవిడ్ సమయంలో మొదట నష్ట పోయింది స్ట్రీట్ వెండర్స్ అని వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని అందులో ముఖ్యంగా పీఎం స్వానిధి పథకమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రాష్ట్రంలో అందరి ఆదాయం రెట్టింపు కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారనన్నారు. అందుకు అనుగుణగా మెప్మాలో అనేక కార్యక్రమాలు తీసుకుని పని చేస్తున్నామన్నారు. గతంలో పేదల ఆదాయం రెండింతలు చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో 2014 నుంచి 2019 వరకు మెప్మాలో అనేక పథకాలు అమలు చేశామన్నారు. ఇప్పుడు ప్రజలందరికీ మేలు చేయడానికి, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలన్న ఉద్దేశ్యంతో వివిధ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అందుకే ఐఏఎస్ అధికారిని మెప్మా కు ఎండీ కావాలని ముఖ్యమంత్రిని అడిగి మరీ అధికారిని ని తీసుకొచ్చానన్నారు. అంతకుముందు ఈ శాఖకు ఐఏఎస్ అధికారి లేరన్నారు. కేంద్రం ఫండ్స్ ను సద్వినియోగం చేసుకోవడానికి అందరూ కృషి చేయాలన్నారు. పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పేదరికం నుంచి బయటపడాలన్నారు. పీఎం స్వానిధి క్రింద మొదటి సారి రుణం రూ.10 వేలు తీసుకుని సక్రమంగా చెల్లిస్తే మరలా రూ. 20 వేలు ఇవ్వడం అవి కూడా సంవత్సరంన్నర కాలంలో కడితే రూ. 50 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతటితో ఆగిపోదు కోటి రూపాయలు ఆపైన కోటిన్నర పొందవచ్చన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఇందులో ఉంటుందన్నారు. పీఎం స్వా నిధి పథకం కింద లబ్దిదారులకు రుణాలపై కేంద్రం 7 శాతం వడ్డీ రాయితీ ఇస్తుందన్నారు. కేవలం 4.5 శాతం వడ్డీ మాత్రమే లబ్దిదారులు భరించాల్సి ఉంటుందన్నారు. పీఎం స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే కోట్లల్లో రుణాలు పొందవచ్చన్నారు... ఈ రుణాలను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధిని సాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రతా పథకాల్లో భాగంగా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలతో పాటు వన్ నేషన్ వన్ రేషన్ కార్డు అనే పథకాలను తీసుకొచ్చిందన్నారు.. రాష్ట్రం నుంచి పీఎం స్వా నిధి పథకం కింద 5 లక్షల 48 వేల 957 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో 5 లక్షల 2 వేల 894 మంది పేదలకు రుణాలిచ్చారన్నారు. పీఎం స్వానిధి అమలులో జాతీయ స్థాయిలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలన్నారు. రుణ మంజూరులో ఉత్తమ పనితీరు కనబరచిన అవార్డులు గెలిచిన గుంటూరు కార్పొరేషన్, పుత్తూరు, రాయచోటి మేజర్ మన్సిపాలిటీ కమిషనర్లకు అభినందనలన్నారు. అత్యుత్తమ పనితీరు కనపరిచి రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధించిన పలు మైనర్ మున్సిపాలిటీ కమిషనర్లు, బ్యాంకర్లకు కు అభినందనలన్నారు.

## టీడీపీ - బీజేపీ - జనసేన.. 2029 తర్వాత కూడా ఇదే కాంబినేషన్.?



**విజయవాడ, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రాజకీయాల్లో ఈక్వేషన్స్ ఎప్పుడెలా మారతాయో చెప్పలేం.! 2014 ఎన్నికల సమయంలో టీడీపీ – బీజేపీ – జనసేన జత కట్టాయి. కానీ, జన సేన పోటీ చేయలేదు. 2018లో ఈ కాంబినేషన్ కథ కంచికి వెళ్ళిపోయింది.. 2019 ఎన్నికల్లో మూడు పార్టీలూ విడివిడిగానే పోటీ చేశాయి. 2024 ఎన్నికల్లో మళ్ళీ కలిసింది ఈ కాంబినేషన్. ఈసారి జనసేన పార్టీ కూడా పోటీ చేయడంతో, మొత్తంగా టీడీపీ – జనసేన – బీజేపీ కూటమి బంపర్ మెజార్టీతో విజయాన్ని అందుకుంది. వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైపోయింది. 2018లో జరిగిన తప్పిదం, ఇంకోసారి జరగకూడదని టీడీపీ బలంగా కోరుకుంటోంది. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వయసునిక్కడ పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది. రాజకీయాల్లో అన్నీ లెక్కల్లోకి వస్తాయ్ మరి. అందుకే, కూటమి 2029లో కూడా ఇలాగే, ఇంతకన్నా బలంగా వుంటుందని టీడీపీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతున్నారు. 2018లో టీడీపీ – బీజేపీ – జనసేన కూటమి విడిపోవడంలో కీలక భూమిక పోషించింది వైసీపీ కుట్ర పూరిత రాజకీయం. ఇది బహిరంగ రహస్యం. బీజేపీలో కొందరు వైసీపీ సానుభూతి పరులు చేసిన పని అది. అయితే, ఇప్పుడు బీజేపీలో వైసీపీ సానుభూతిపరులకు అసలు ఆస్కారమే లేకుండా పోయింది. అసలంటూ వైసీపీలో వైసీపీ సానుభూతిపరుల్ని ముందు ముందు బూతద్దం వేసి వెతకాల్సి రావొచ్చు. సరిగ్గా కూటమి ఫోకస్ పెడితే, వారం రోజుల్లో వైసీపీ కాలగర్భంలో కలిసిపోతుంది. కాంగ్రెస్‌లోకి వైఎస్ జగన్ దూకెయ్యాల్సి రావొచ్చు. ఎవరు ఔనన్నా ఎవరు కాదన్నా వైసీపీ మనుగడ అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకం. ఏ చిన్న పొరపాటుకీ 'కూటమి పరంగా' ఆస్కారం ఇవ్వకపోవతే టీడీపీ – బీజేపీ – జనసేన.. ఈ పార్టీలకి ముందు ముందు తిరుగుండదు. వైసీపీ పుంజుకునే అవకాశమూ వుండదు. ఏదన్నా తేడా జరిగితే, తొలుత ఇబ్బంది పడేది టీడీపీయే గనుక.. చంద్రబాబు ఈసారి గతంలోలా తప్పిదాలకు ఆస్కారం ఇవ్వకపోవచ్చు. కానీ, ఈ మూడు పార్టీల్నీ విడగొట్టేందుకు వైసీపీ, నానా రకాల కుట్రలూ చేస్తూనే వుంది. వైసీపీ సోషల్ మీడియా విభాగం నుంచి పెద్దయెత్తున నియామకాలు, ఈ దుష్ప్రచారం కోసమే జరిగాయి, జరుగుతున్నాయ్.! ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారం, కూటమి పార్టీల్లోని ముఖ్య నేతలపై జరుగుతున్న వ్యక్తిగత దూషణల పర్వంపై తగిన చర్యలు తీసుకోవడం ద్వారా, వైసీపీని నిలువరించేందుకు అవకాశం వుంది. సో, ఎలా చూసినా, 'జమిలి' ఎన్నికల్లో కూటమిగానే టీడీపీ – బీజేపీ – జనసేన పోటీ చేయనున్నాయి. అయితే, ఎన్నికలకి ఇంకా చాలా చాలా సమయం వుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. ప్రస్తుతానికి మూడు పార్టీలదీ ఒకటే మాట.!

## స్టీరింగ్ పట్టి ఆర్టీసీ బస్సు నడిపిన మంత్రి

- పెనుకొండ బస్టాండ్ లో నూతనంగా మంజూరైన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన మంత్రి సవిత.
- ఓ బస్సును స్వయంగా నడిపి చూసిన మంత్రి
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 బస్సులు కొనుగోలు చేసినట్లు వెల్లడి..



**పెనుగొండ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత బస్సు నడిపి ఇటు అధికారులను, అటు పార్టీ శ్రేణులను ఆశ్చర్యానికి గురి చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ ఆర్టీసీ డిపోకు నూతనంగా రెండు బస్సులు మంజూరు అయ్యాయి. ఈ నేపథ్యంలో పెనుకొండ బస్టాండ్ లో నూతనంగా మంజూరైన రెండు ఆర్టీసీ బస్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా ఓ బస్సు ట్రైల్ రన్ చేశారు. మంత్రి సవిత స్టీరింగ్ పట్టుకుని బస్సు నడపడంతో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, పార్టీ శ్రేణులు ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పదివేల కోట్లు అప్పు చేసినా మౌలిక వసతుల కల్పనకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. కొత్త బస్సులను గత ప్రభుత్వంలో కొనుగోలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 బస్సులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎం మధుసూధన్, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ విక్రయిస్తూ పట్టుబడ్డ బీటెక్ విద్యార్థి



**హైదరాబాద్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** భాగ్యనగరాన్ని డ్రగ్స్ మహమ్మారి వీడటం లేదు. నిత్యం ఎక్కడో ఒక చోట డ్రగ్స్ పట్టుబడుతూనే ఉంది. ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలనే దురాలోచనతో యువత చెడు మార్గాలను ఎంచుకుంటోంది. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలైన పరిస్థితి ఏర్పడుతుంది. ఉన్నత చదువులు చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించి స్థిరపడాల్సిన కొంతమంది యువత చెడుమార్గాలను ఎంచుకుని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇటీవలే హైదరాబాద్లో భారీ డ్రగ్స్ పట్టుబడి మూడు రోజులు కూడా గడువకముందే మరోసారి డ్రగ్స్ పట్టుబడింది. పక్కా సమాచారంతో థియేటర్ వద్ద డ్రగ్స్ను పట్టుకున్నారు పోలీసులు. అయితే డ్రగ్స్ను విక్రయిస్తూ పట్టుబడింది మాత్రం బీటెక్ విద్యార్థి. వనస్థలిపురంలో సుష్మ థియేటర్ వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. పక్కా సమాచారంతో థియేటర్కు వద్దకు వెళ్లిన హయతనగర్ ఎక్సైజ్ పోలీసులు.. తనిఖీ చేయగా డ్రగ్స్ విక్రయిస్తూ బీటెక్ విద్యార్థి జాన్ పట్టుబడ్డాడు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న జాన్ నుంచి 7 గ్రాముల ఎండీఎమ్ఏ డ్రగ్స్ను గుర్తించిన పోలీసులు దాన్ని స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ పాటు విద్యార్థి సెల్ఫోన్ను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రాము డ్రగ్ను రూ.2500కు తీసుకొచ్చి రూ.5000 చొప్పున అమ్మకాలు చేస్తున్నాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుడు నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. విద్యార్థి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు.

## సికింద్రాబాద్ ఆర్డీవోగా సాయిరామ్

**సికింద్రాబాద్, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** అధికారుల బదిలీలలో భాగంగా పి. సికింద్రాబాద్ ఆర్డీవోగా పి. సాయిరామ్ నియమితులయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న దశరథ్ సింగ్ హెచ్ఎండీఏ ఓఆర్ఆర్ స్పెషల్ కలెక్టర్ పిఏగా బదిలీ అయ్యారు.

## వెంకట రెడ్డి నోరు విప్పారు.. పెద్దిరెడ్డికి ఉచ్చు బిగుస్తోంది!



**విజయవాడ, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** వెంకటరెడ్డి. ఏపీలో కొన్నాళ్లుగా వివాదంగా మారిన పేరు ఇది. వైసీపీ హయాంలో గనుల శాఖకు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన అధికారి. వెంకటరెడ్డి. ఏపీలో కొన్నాళ్లుగా వివాదంగా మారిన పేరు ఇది. వైసీపీ హయాంలో గనుల శాఖకు మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన అధికారి. అయితే.. ఆ నాటి కాలంలో వైసీపీ అస్మదీయులకు ఇసుక రీచ్‌లను అతి తక్కువ ధరలకే కట్టబెట్టారని పెద్ద ఎత్తున అభియోగాలు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే ఆయన కొన్నాళ్లు పారిపోయారు. చివరకు హైదరాబాద్‌లో ఏసీబీ పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత.. ఆయనను విజయవాడకు తీసుకువచ్చి కోర్టు ముందు హాజరు పరిచారు. దీంతో ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. ప్రస్తుతం విజయవాడ జైల్లో ఉన్నారు. ఇటీవల రెండు రోజు ల పాటు కస్టడీకి తీసుకున్న అధికారులు ఆయన నుంచి పలు కీలక విషయాలను సేకరించారు. అనంతరం.. సర్కారు అనుమతితో ఆయా వ్యవహారాలపై దృష్టి పెట్టారు. తాజాగా గనుల శాఖ కార్యాలయంలోని రహస్య అల్మరాల్లో ఉంచిన ఫైళ్ల వివరాలను వెంకటరెడ్డి వెల్లడించినట్టు తెలిసింది. దీంతో ఏసీబీ అధికారులు ఆ ఫైళ్లను స్వాధీనం చేసుకునేందుకు రంగంలోకి దిగారు. ఏపీఎండీసీ కార్యాలయంలో తనిఖీలు చేపట్టిన అధికారులు సదరు ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటిని విశ్లేషించి.. ఆ నాటి ప్రభుత్వంలో ఇసుక అక్రమాల్లో జోక్యం ఉన్నట్టుగా భావిస్తున్న అప్పటి గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాత్రను తెలుసుకోనున్నారు. అనంతరం.. ఆయనను కూడా ఈ కేసులో చేర్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు వంటి కీలక జిల్లాల్లో వైసీపీఅనుకూల కంపెనీకి ఇసుక రీచ్ కట్టబెట్టారని.. తద్వారా అక్రమంగా సొమ్మును పోగేసుకున్నారని.. ఎన్నికలకు ముందు టీడీపీ నాయకులు ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు వెంకట రెడ్డి నోరు విప్పడంతో పెద్దిరెడ్డికి ఉచ్చు బిగిస్తుందన్న చర్చ జోరుగా సాగుతోంది. ఇప్పటికే సొంత నియోజవర్గం పుంగనూరులోకి పెద్దిరెడ్డిని రాకుండా.. పోలీసులు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

## జగన్-షర్మిల ఆస్తుల వ్యవహారంపై విజయమ్మ బహిరంగ లేఖ



**విజయవాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** జగన్–షర్మిల ఆస్తుల వ్యవహారం తీవ్ర వివాదం రూపుదాల్చిన నేపథ్యంలో, వారి తల్లి వైఎస్ విజయమ్మ బహిరంగ లేఖ రాశారు. ఓ తల్లిగా తనకు ఇద్దరు బిడ్డలూ సమానమేనని స్పష్టం చేశారు. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానం అనేది నిజం అని ఉద్ఘాటించారు. అంతేకాదు, నలుగురు చిన్న బిడ్డలకు ఆస్తులు సమానంగా పంచాలన్న వైఎస్ ఆజ్ఞ కూడా నిజం అని విజయమ్మ పేర్కొన్నారు. "ఆస్తులు వృద్ధిలోకి తీసుకురావడంలో జగన్ కష్టం ఉందనేది నిజం. అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులే అన్నది నిజం. కుటుంబ ఆస్తులను సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నది కూడా నిజం. నాన్నా... నీ తర్వాత ఈ లోకంలో పాప (షర్మిల) మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని అని ఈ మేరకు వైఎస్ చివరి రోజుల్లో జగన్ ఆయనకు మాట ఇచ్చారు. ఈ నిజం 'నాలో నాతో వైఎస్ఆర్' పుస్తకంలో ఎప్పుడో

- 2లో

## 30న గాంధీ భవన్ లో కులగణన పై సమావేశం



**హైదరాబాద్,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొంటారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ఆలోచన, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా తీస్కొన్న కుల ఘననకు సంబంధించి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ, మన కేబినెట్ మంత్రులు, మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల దేశ వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతోంది. ఇలాంటి తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 4వ తేదీ నుంచి రాష్ట్రంలో కుల ఘనన ప్రక్రియ చేపట్టాలని అందు కోసం 80 వేల మంది ఉద్యోగులను కేటాయించి తగిన విధంగా ముందుకు పోతున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో లోతుగా చర్చించి పార్టీ పరంగా దీనిపై ఒక కార్యాచరణ తీస్కోవాలని నిర్ణయించడం జరిగింది. అందువల్ల పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఈ నెల 30న బుధవారం నాడు ఉదయం 10.30 గంటలకు మంత్రులు, సలహాదారులు, ఎంపీ లు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, విప్ లు, కార్పొరేషన్ చైర్మన్ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఏఐసీసీ ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొంటారు.

## గాంధీ" లో నిఘా మరింత పటిష్టం

**సికింద్రాబాద్, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరిచేందుకు మరిన్ని సీసీ కెమేరాలను ఏర్పాటు చేసినట్లు గాంధీ ఆసుపత్రి సుపరింటెండెంట్ ప్రొ. సీహెచ్ఎన్. రాజకుమారి, చిలకలగూడ ఏసీపీ జైపాల్రెడ్డిలు తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూమ్, నూతనంగా ఏర్పాటు చేసిన హైరెజల్యూషన్ సీసీ కెమేరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు రోగులు, రోగి సహాయకులు, వైద్యులు, సిబ్బందికి భద్రత, భరోసా కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు. అత్యవసర విభాగాలు, ఓపీ, ఆయా వార్డులు, విభాగాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్ని సీసీ కెమేరాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్లో సీసీ కెమేరాలు పుటేజిని నిరంతరం పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ఆయా ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు, సెక్యూరిటీ గార్డులు, ఇతర సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన నిపుణులను నియమించనున్నట్లు తెలిపారు. సీసీ కెమేరాల పుటేజీ ఆధారంగా అనేక క్లిష్టమైన కేసులను ఛేదించినట్లు చిలకలగూడ ఏసీపీ జైపాల్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్, ప్రొ. సునీల్ కుమార్, ఆర్ఎంఓ–1 శేషాద్రి, చిలకలగూడ సీఐ అనుదీప్, గాంధీ ఆసుపత్రి సీసీ కెమేరా కమెండ్ కంట్రోల్ రూమ్ నిర్వాహకుడు శ్రీకాంత్ తదితరలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
1ST ADDITIONAL DISTRICT JUDGE :: KRISHNA :: MACHILIPATNAM
M.V.O.P. No. 108/2023

Between :-
Gudivada Kamalakar ... Petitioner
AND
1) Izzada Siva Sankar (Driver of Bike)
2) Izzada Durga Naresh (Owner of Bike)
... RESPONDENTS

To :
R2) : Izzada Durga Naresh, S/o. Suryanarayana, Hindu, Aged : 35 Years, Owner of Bike Bearing No. TS 10 EC 3243, Resident of Plot No. 380, Defense Colony, Sainikpuri, Secunderabad-500094, Telangana State.

పై నెంబరు గల M.V.O.P. నందు మీకు నోటీసు నిమిత్తం ది. 28-11-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30 ని.లకు హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల పరోక్షముగా, మీకు వ్యతిరేకముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది : 28-11-2024

ఇట్లు
జి.వి. రమణ
న్యాయవాది, మచిలీపట్నం.
సెల్ : 9393778888.

మచిలీపట్నం.
ది. 28-10-2024

## గురు సాంగత్యంతోనే మంచి ప్రవర్తన, సరైన నడవడిక సమకూరుతాయి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 (వార్తాప్రభ) :** కొంపల్లి మున్సిపాలిటీ ఎన్సీఎల్ నార్త్ కాలనీలో రాచర్ల రవిచంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జగద్గురు "శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి గురుపాదుక పూజ" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై గురుపాదుక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ మంచి గురువు సాంగత్యంతో సరైన నడవడిక, మంచి ప్రవర్తన అలవరుతుందన్నారు. జగద్గురు శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి పాదుకల పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు శిరీష ప్రవీణ్ రావు, సన్న రవి, నాయకులు నరేందర్ రెడ్డి, వేణు, రాము, జగన్మోహన్ రెడ్డి, రాంరెడ్డి, సంతోష్ రావు, చంద్రశేఖర్, చందర్ రాజు, సోమ శేఖర్, వేణు గౌడ్, శశిధర్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు అక్షిత ఫౌండేషన్ కృషి అభినందనీయం




**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ 125 - గాజులరామారం డివిజన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవ తరగతి విద్యార్థుల పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి మంగళవారం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అక్షిత ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సురేష్ కుమార్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, సురేష్, సుంకరి చందు, వెంకటేష్, నవీన్, శేఖర్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్ విధానాన్ని వినియోగించుకున్న కుమార్ యాదవ్.



**కూకట్ పల్లి, అక్టోబర్29(వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీటి బిల్లులు చెల్లించడానికి వన్ టైం సెటిల్మెంట్ విధానాన్ని తీసుకొని వచ్చిందని రెవెన్యూ ఇంచార్జ్ రఘురాం వెల్లడించారు. ఈనెల 31 తేదీ వరకు పెండింగ్లో ఉన్న నల్ల బిల్లులు మొత్తాన్ని చెల్లించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా ఆలస్య రుసుము వడ్డీలో రాయితీ తీసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. నల్ల కలెక్షన్ ను వాడే వాడికే ఈ అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. గతంలో ఓటు వేసే పథకాన్ని వినియోగించుకొని వారు ఒకేసారి బిల్లు చెల్లిస్తే ఆలస్య రుచులు తోపాటు వడ్డీ మాఫీ చేయడమే కాక ఈ పథకాన్ని అర్హులవుతారని ఈ పథకం నుండి ప్రయోజనం పొందాలంటే భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమంగా బిల్లులు చెల్లిస్తామని రాసి ఇవ్వాలని అంతేకాకుండా బిల్లు నుంచి చెల్లింపు విషయంలో వారి విఫలమైతే ఈ పథకం కింద వారు పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తామని తెలిపారు. వడ్డీ మాఫీ పరిధిలో నల్ల బకాయిల పైన వడ్డీ మాఫీ కోసం అధికారుల స్థాయి బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారని మేనేజర్ స్థాయిలో 2000వేల వరకు డిప్యూటీ జనరేటర్ మేనేజర్ స్థాయిలో పదివేల వరకు జనరల్ మేనేజర్ స్థాయిలో లక్ష రూపాయల వరకు చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో లక్ష కంటే ఎంత ఎక్కువ ఉంటే అంతటినీ మాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇంచార్జ్ రఘురాం సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమార్ యాదవ్, బిల్ రీడర్ విక్కీ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గం



**దంతాలపల్లి అక్టోబర్ 29 (వార్తా ప్రభ)** దంతాలపల్లి నూతన ప్రెస్ క్లబ్ మండల కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఊడుగుల ఐలేష్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, గౌరవ అధ్యక్షులు దాసు, పంతం సురేందర్ ముఖ్య గౌరవ సలహాదారుడు భూపతి కాశయ్య గౌడ్, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, మంగళవారం మర్యాదపూర్వకంగా ఎస్సై పిల్లల రాజును కలిసి ఘనంగా సమ శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెలికితీస్తూ, అన్యాలను అక్రమాలను ఎప్పటికప్పుడు ఎండ కడుతూ, సమాజంలో ఒక జర్నలిస్టులుగా మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నూతన ప్రెస్ క్లబ్ కొత్త వరవడితో, ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# నవంబర్-1 నుండి 30 వరకు అమరవీరుల సంస్మరణ సభలు

**● గోదావరిలోయ ప్రతిఘటన నిర్మాత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 40 వ వర్ధంతి సభల సందర్భంగా పోస్టర్, కరపత్రాల ఆవిష్కరణ. ● ఐపిఓడబ్ల్యు ఎం.పుణ్యవతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దక్షిణ భారతదేశ రాజకీయ సమాఖ్య వ్యవస్థాపకులు మహ్మద్ రషీద్ ద్రావిడ.**



**జవహర్ నగర్, అక్టోబర్,29:(వార్తా ప్రభ)** గోదావరిలోయ ప్రతిఘటన పోరాట నిర్మాత, అమరవీరుడు కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 40 వ వర్ధంతి సందర్భంగా భారత విప్లవ ప్రతిఘటనోద్యమంలో భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం తమ చివరిశ్వాస వరకు పోరాడి అమరులైన వారి ఆశయసాధలలో బాగంగా గ్రామ గ్రామాన నవంబర్ 1 నుండి 30 వరకు సభలు, సమావేశాలు నిర్వహించండని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తూ, పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఐపిఓడబ్ల్యు మేడ్చల్ జిల్లా నాయకురాలు ఎం.పుణ్యవతి అధ్యక్షతన 2024, అక్టోబర్-29, మంగళవారం రోజు కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాజినగరులో జరిగిన కార్యక్రమానికి దక్షిణ భారతదేశ వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్ రషీద్ ద్రావిడ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దోపిడీ, పీడన, అణిచివేతలేని నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధనలో అసువులు బాసిన వీరుల అమరత్వం హిమాలయ శిఖరం కన్న చాల గొప్పదని అన్నారు. వారు అందించిన పోరాట స్పూర్తితో కుల, మత, ప్రాంతీయతత్వాలకు వ్యతిరేకంగా బలమైన ప్రజాఉద్యమాలు, వర్గపోరాటల నిర్మాణ అవసరాన్ని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ను కైవసం చేసుకోవడానికి సామ్రాజ్యవాదులు సృష్టిస్తున్న ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తీవ్రంగా ఖండించాలని ఇఫ్టూ (శ్రామిక స్పందన) నేత బడిగే వెంకటేశ్వర్లు కోరారు. అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఐపిఓడబ్ల్యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత ఎత్తిచూపారు. నవంబర్-9, హైదరాబాద్(బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్), నవంబర్-16 న కర్నూలు జిల్లా, ఆదోని అంబేద్కర్ భవనంలో జరిగే కామ్రేడ్ సిపిరెడ్డి 40 వ వర్ధంతి బహిరంగ సభలను మరియు నవంబర్-30 న నిజామాబాద్, ఆర్మూర్ లో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు పి.సునీత విజ్ఞప్తి చేశారు. పౌర ప్రజాస్వామ్య హక్కుల కొరకు పోరాడిన 90 శాతం అంగవైకల్యం కలిగిన జి.ఎన్. సాయిబాబాను మావోయిస్టు అనే ముద్రవేసి, 10 సంవత్సరాలు అండసెల్ లో క్రూర నిర్బంధానికి గురిచేసి, ఏడు నెలల కిందట నిర్దోషి అని వదిలివేసి, ఆయన తీవ్ర అనారోగ్యంతో మరణించడానికి కారణమైన కేంద్ర ప్రభుత్వం అనుసరించిన అప్రజాస్వామిక, అమానుష, రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి ఎండగట్టారు. చత్తీస్ ఘడ్, ఒరిస్సా తదితర రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ (అంతిమ యుద్ధం) పేరుతో ఆదివాసులను అడవి నుండి గెంటివేసే పోలీసు, మిలటరీ చర్యలను తీవ్రంగా ఖండించారు. నిత్యం ఎన్కౌంటర్ల పేరుతో జరుగుతున్న మానవ హనాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లక్ష్మీ, ప్రియా, సరిత, పద్మ, అంకిత, సునీత, వాసవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

**- శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 29 (వార్తాప్రభ):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పలు సమస్యల పై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు శోభన్ మరియు సిఐటియు శేరిలింగంపల్లి కార్యదర్శి కొంగరి కృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మరియు మినీ టీచర్లు ప్రతినెల జీతాలు సకాలంలో వచ్చే విధంగా చూడాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించే విధంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. మినీ అంగన్వాడి సెంటర్లను ప్రభుత్వం మెయిన్ సెంటర్ గా గుర్తించినప్పటికీ టీచర్లకు రావాల్సిన జీతభత్యాలు వచ్చే విధంగా చూడాలి. అంగన్వాడి కేంద్రాలకు అద్దె భవనాలకు ప్రభుత్వం మూడు వేల రూపాయలు ఇస్తుంది కానీ మహానగరంలో అద్దె భవనాలు 10,000 రూపాయలు టీచర్లు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది కావున రూము రెంట్లు ను పెంచే విధంగా చూడాలని కోరారు. అంగన్వాడీ టీచర్లకు మరియు హెల్పర్లకు మినీ టీచర్లకు డబల్ బెడ్ రూములు వచ్చే విధంగా చూడాలి అని కోరారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ %డ% హెల్పర్స్ ఉద్యోగుల సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని , తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు నాగమణి, శ్రీలత,మరియు టీచర్లు లక్ష్మీ, ప్రవీణ,లక్ష్మీకాంతం,జ్యోతి, ప్రవీణ,త్యాయర్ ఉన్నిసా మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి

**- రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానం 4.0 పై వివరణ**

**- పారిశ్రామికాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపు**



**తిరుపతి : అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామి పెట్టుబడుల కేంద్రంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం లో భాగస్వామ్యులు కావాలంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖా మంత్రి టి.జి.భరత్ శ్రీసిటీలోని పరిశ్రమల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీసిటీలో పరిశ్రమల ప్రధాన కార్యనిర్వాహకులు (సీఈఓలు), ఇతర ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పారిశ్రామిక విధానం-4.0 తీరు తెన్నుల గురించి వివరించారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాబోయే ఐదేళ్లలో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను, 10 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా కార్యాచరణను అమలు చేస్తామని మంత్రి చెప్పారు. ఈ విధానంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఈ), ఎలక్ట్రానిక్స్, ఆహార శుద్ధి, పర్యావరణ హరిత శక్తి, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులపై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. వేగం, సామర్థ్యం, సుస్థిరత ద్వారా ఆర్థిక పరివర్తన సాధించే ప్రాథమిక సూత్రాలతో పారిశ్రామిక పాలసీ రూపకల్పన చేయబడిందన్న ఆయన, సుస్థిర పారిశ్రామిక అభివృద్ధిని పెంపొందించుకుంటూ ఆవిష్కరణలు, అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించే ఆంధ్రప్రదేశ్ని నిర్మించాలనే ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. పాలసీ క్రమబద్ధీకరణలో వ్యాపారవేత్తల సూచనలు, ఆలోచనలు ఎంతో కీలకమైందన్న మంత్రి, ఈ సమావేశంలో చురుకైన చర్చల ద్వారా ప్రతినిధులు తమ అభిప్రాయాలను తెలుపాలని కోరారు. మంత్రి వ్యాఖ్యలకు కొనసాగింపుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ మాట్లాడుతూ, మరింత విశ్లేషణతో 'వేగవంతమైన వ్యాపార విధానం' కోసం తీసుకువస్తున్న వివిధ నిర్ణయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, పరిశ్రమల కోసం అవసరమైన మౌలిక సదుపాయాల స్థాపన, అభివృద్ధి, రంగాలవారీగా ప్రోత్సాహకాలతో కూడిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్కుల (పిఐపి) కోసం బహుళ-స్థాయి పెట్టుబడి ఫ్రేమ్వర్క్తో ఆంధ్రప్రదేశ్ నూతన పారిశ్రామిక విధానం ప్రత్యేకంగా తీర్చి దిద్దబడిందన్నారు. ఈ విధానం సైజు (నానో నుండి మెగా) వారీగా పార్కులను వర్గీకరించడంతో పాటు వివిధ పెట్టుబడి శ్రేణులకు (సబ్లార్జ్, లార్జ్, మెగా) ప్రోత్సాహకాలను అందిస్తుందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించడం, ఉద్యోగాలను సృష్టించడం, ఆర్థిక వృద్ధిని పెంచడం రాష్ట్రం లక్ష్యంలో భాగంగా వివరించారు. ప్రత్యేకంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, పర్యావరణ స్నేహపూర్వక విద్యుత్, ఎలక్ట్రానిక్స్ మరియు ఆహార శుద్ధి రంగాలకు అధిక ప్రోత్సాహకాలు, 40% వరకు సబ్సిడీలు, 6% డీకార్బనైజేషన్ సబ్సిడీ మరియు వ్యాపార నిర్వహణలో తక్కువ సమయంలో సౌలభ్యాలను కల్పించడం, ఈ విధానంలో కీలకంగా ఉన్నాయని తెలిపారు. అంతేకాక, ఎగుమతుల లక్ష్యాన్ని 40 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ఆటోమోటివ్, ఔషధం, అంతరిక్ష రంగాలలో ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. "ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" నినాదంతో రాష్ట్రంలో 175 ప్రణాళికాబద్ధమైన పారిశ్రామిక పార్కులు మరియు ఎలక్ట్రానిక్స్ కోసం ప్రత్యేకంగా నిధుల కేటాయింపు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ కల్పన, సుస్థిర వృద్ధిని సాధించడం ప్రభుత్వ లక్ష్యంలో భాగమన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి పరిశ్రమల కోసం ఆకర్షణీయ కేంద్రంగా మారుస్తూ, దీని ద్వారా స్థిరమైన పరిశ్రమాభివృద్ధిని సాధించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం జేశారు. సమావేశానికి హాజరైన వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, నూతన పారిశ్రామిక విధానాన్ని హర్షిస్తూ, ముఖ్యంగా పనులు వేగవంతంగా సాగేలా చేసే (స్పీడ్ ఆఫ్ డూయింగ్బిజినెస్) విధానానికి ప్రశంసలు తెలియజేశారు. లు, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉద్దేశించిన ప్రోత్సాహకాలను అభినందిస్తూ, పెండింగ్లో ఉన్న ప్రోత్సాహకాలను త్వరగా రీయింబర్స్మెంట్ చేయాలని అభ్యర్థించారు. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలను పరిష్కరించడానికి, ఫిర్యాదుల పరిష్కారానికి విధాన సౌలభ్యంపై వారు ప్రస్తావించారు. శ్రామికశక్తి ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వృత్తి శిక్షణా కార్యక్రమాలలో పెట్టుబడిని పెంచాలని సూచించారు. శ్రీసిటీ పారిశ్రామిక వర్గానికి నూతన పారిశ్రామిక విధానం, దాని ముఖ్య అంశాలను వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినందుకు మంత్రి, కార్యదర్శికి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ చొరవ ప్రపంచ పెట్టుబడులకు రాష్ట్రాన్ని ప్రధాన గమ్యస్థానంగా మార్చడంలో ప్రభుత్వ చురుకైన విధానానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా మంత్రి, పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీసిటీలోని వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. డైకిన్ ఇండియా పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి ఇతర అంశాలను ఆరాతీశారు. రాష్ట్ర ఆర్థిక దృక్పథాన్ని సాకారం చేయడంలో ముఖ్యమైన ముందడుగు వేస్తూ, ఆంధ్రప్రదేశ్ను ప్రముఖ ప్రపంచ పారిశ్రామిక గమ్యస్థానంగా మార్చేందుకు ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రతినిధుల భాగస్వామ్య నిబద్ధతతో ఈ సమావేశం ముగిసింది.

# హైదరాబాద్

బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో సుఖినోభవంతు ట్రస్ట్ వారు

## 80 మంది దివ్యాంగులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ



**జవహర్ నగర్, అక్టోబర్,29:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మదర్ థెరిస్సా కాలనీ అధ్యక్షులు బూడిద వెంకటేష్ ఆధ్వర్యంలో సుకునో భవంతు ట్రస్ట్ వారు 80మంది దివ్యాంగులకు వితంతువులకు దుప్పట్లు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రంలో ట్రస్ట్ సభ్యులు పి. వెంకటరమణ, నారాయణ శర్మ, ప్రవీణ్,హారిక,విజయ, సునీత, లక్ష్మి, రాణి, రత్న ప్రభ, సోషల్ వర్కర్, ఎం. మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ పెద్దలు మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉందన్నారు.

## బౌరంపేటలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**దుండిగల్ అక్టోబర్ 29 (వార్తాప్రభ) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 20వ వార్డులోని జెఎన్ఎన్ యుఆర్ఎం లక్ష్మీ నగర్ కాలనీలో కౌన్సిలర్ మురళి యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మున్సిపల్ చైర్ పర్సన్ శంబీపూర్ కృష్ణవేణి క్రిష్ణ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని, జనాభా అభివృద్ధికి అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంబిపూర్ కృష్ణ, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిల్లెశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సలహాదారులు కామేశ్వర్ రావు, కాలనీ వాసులు లక్ష్మణ్, శ్యామ్, బాబీ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధన్వంతరి నారాయణ మూర్తి జన్మ దిన వేడుక



**కూకట్ పల్లి, అక్టోబర్29(వార్తాప్రభ):** కె.పి.హెచ్.బి. నాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో వారి కుల దైవమైన ధన్వంతరి నారాయణమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కె.పి.హెచ్.బి. నాయి బ్రాహ్మణ అసోసియేషన్ ప్రెసిడెంట్ పన్నాడి రమేష్ మాట్లాడుతూ ధన్వంతరి మూర్తి కులంలో మేము పెట్టడం మా పూర్వజన్మ సుకృతం ధన్వంతరి మా కుల దైవం అయినందుకు మాకు జన్మ ధన్యం అయింది మనుగడ పుట్టినప్పటి నుండి చచ్చేదాకా ఆయుర్వేదం ఎంతో అమృతం లాంటిది దానిని ఇప్పుడు అందరు వదిలేసి ఇంగ్లీష్ మందులకి అలవాటు పడ్డారనీ, అనధికారంలో ఆయుర్వేదిక్ కు ఎంతో ప్రాముఖ్యత ఉండేది అప్పుడు ఇంగ్లీష్ మందులు లేవు ఓన్లీ ఆయుర్వేదిక్ ఇప్పుడు ఇంగ్లీష్ మందులు వచ్చాయి ఆయుర్వేదిక్ ఉన్నప్పుడు ఎలాంటి రోగాలు లేవు ఇప్పుడు ఇంగ్లీష్ మందులు వచ్చాక అన్ని రోగాలే అందుకే మళ్ళీ మా ధన్వంతరి నారాయణమూర్తి ఈ భూమి మీదకి రావాలి మళ్లీ ఆయుర్వేదానికి ప్రాణం పోయాలని కోరుకుంటున్నా. ఈ కార్యక్రమంలో నరసింహ నాయి.ప్రెసిడెంట్ పన్నెండి రమేష్ నాయి. సెక్రటరీ తాటిపాముల వెంకటేష్ నాయి. మాజీ అధ్యక్షులు సతీష్ నాయి. వార్డ్ మెంబర్ కృష్ణ. వార్డు నెంబర్ మహేష్. రమేష్. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా అబ్దుల్ హమీద్ బాధ్యతలు స్వీకరించారు.

**సిద్దిపేట అక్టోబర్ 29 (వార్తాప్రభ):** మంగళవారం సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా అబ్దుల్ హమీద్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో హైదరాబాద్ లోని ఎలక్షన్ సిఈఓ కార్యాలయంలో పనిచేసి బదిలీపై జిల్లాకు బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పై పూర్తిగా అవగాహన తెచ్చుకొని జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు సమర్థవంతంగా అందేలా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు ఇక్కడ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం జిల్లాకు బదిలీ పైన వెళ్ళారు.

# ఎడిటోరియల్

## వైసీపీ స్లాట్ లోకి జనసేన ?

రాజకీయాల్లో శూన్యత అన్నది ఒక్కోసారి ఉంటుంది. మరి కొన్ని సార్లు చేసుకోవాల్సి వస్తుంది. ఇపుడు ఏపీలో అదే పని జరుగుతోందా అంటే జనసేన అధినాయకత్వం ఆలోచనలు చూసూంటే అదే అవును అనిపించేలా ఉంది. ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయ్యాక బాగా వీక్ అవుతోంది. ఆ పార్టీలోని నేతలు అంతా కూటమి వైపుగా సాగుతున్నారు. కొందరు టీడీపీని ఎంచుకుంటే మరికొందరు జనసేన వైపు వస్తున్నారు. ఇక వైసీపీలో ఉన్న వారిలో అత్యధికులు పార్టీలో ఉన్నారా లేదా అన్నట్లుగా ఉన్నారు.వైసీపీలో జగన్ కి పార్టీ నేతల నిర్లిప్తత కొంత ఇబ్బందిని పెడుతోంది. పార్టీని పుంజుకునేలా చేయాలని ఎంత చూసినా నేతల నుంచి తగినంత స్పందన రావడం లేదు. మరో వైపు చూస్తే టీడీపీ కూటమి ఎత్తుకు పై ఎత్తు వేస్తూ వైసీపీని చిత్తు చేస్తోందిటీడీపీ జనసేన రెండూ వైసీపీని టార్గెట్ చేస్తున్నాయి. ఎక్కడ వీలైతే అక్కడ వైసీపీని దెబ్బ తీయడానికి కాచుకుని కూర్చున్నాయి. జనసేన అయితే కొత్తగా నాయకత్వాన్ని నిర్మించుకోవాలని మొదట భావించింది. కానీ ఇపుడు మాత్రం ఆలోచనలు మారాయని అంటున్నారు. అలాగే ఆట తీరు మార్చింది అని అంటున్నారు.వైసీపీ నుంచి వచ్చే బిగ్ షాట్స్ కి ఘన స్వాగతం పలకడమే కాకుండా డోర్స్ ఓపెన్ చేసింది. ఎందుకంటే పార్టీ నాయకత్వాన్ని ఎక్కడికక్కడ బలోపేతం చేయడం మంచిదే కానీ అది లాంగ్ టెర్మ్ ప్రాసెస్. అదే టైం లో వైసీపీ ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే సంక్షోభంలో ఉంది.దానికి క్యాష్ చేసుకోవడమే రాజకీయంగా ఉత్తమం అని జనసేన భావిస్తోంది. వైసీపీకి ఏ మాత్రం చాన్స్ ఇచ్చినా మళ్ళీ బలంగా మారుతుందని అది జనసేన భవిష్యత్తు అలాగే పార్టీ విస్తరణకు అడ్డంకిగా మారుతుందని భావించే చాలా మందిని వరసబెట్టి చేర్చుకుంటున్నారు అని అంటున్నారు.ఇప్పటికే కొందరు మాజీ ఎమ్మెల్యేలను మాజీ మంత్రులను జనసేన చేర్చుకుంది. నిజానికి అది జనసేన అధినాయకత్వం పాలసీయే కాదు, కానీ రాజకీయ అనివార్యతే అలా వ్యూహాలు మార్చేలా చేసింది అని అంటున్నారు.ఇక మీదట కూడా మరింత మందిని వైసీపీ నుంచి ఆకర్షించే కార్యక్రమానికి జనసేన తెర తీస్తోందని అంటున్నారు. జనసేనలో చేరడం వల్ల ఆ పార్టీ నేతలకు కూడా లాభంగానే ఉంది అని అంటున్నారు. అక్కడ పోటీ నాయకత్వం లేకపోవడం ఒక రకమైన అడ్వాంటేజ్ అయితే రేపటి రోజున కూటమిలో అధికారం పంచుకునే చాన్స్ కూడా దక్కుతుంది అన్నది మరో అడ్వాంటేజ్.ఇలా ఉభయకుశలోపరిగా ఈ చేరికలు ఉంటున్నాయి. ఏపీలో వైసీపీని బాగా తగ్గించాలన్నది నిన్నటి దాకా టీడీపీ ప్లాన్ అయితే దానికి జనసేన కూడా జత కలుస్తోంది. ఎందుకు అంటే వైసీపీ ఎంత బలహీనం అయితే అంతలా ఎదిగే పార్టీ ఏపీలో జనసేన మాత్రమే అని అంటున్నారు.ఏపీలో ఎటూ టీడీపీ బలంగా ఉంది. దానితో ఢీ కొట్టే పార్టీగా వైసీపీ ఉండాల్సింది. అయితే రాజకీయంగా కొన్ని సమస్యలు ఆ పార్టీని వెంటాడుతున్నాయి. దాంతో వైసీపీని వీక్ చేస్తే ఆ పొలిటికల్ స్లాట్ లోకి సులువుగా వెళ్లవచ్చు అన్నదే జనసేన ఎత్తుగడగా చెబుతున్నారు. దాంతో రానున్న రోజులలో ఏపీలో అనేక సంచలన పరిణామాలు చోటు చేసుకునే వీలు ఉందని అంటున్నారు.

## విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసిన గొల్లపూడి పాత రైల్వే కట్ట వాసులు

● ఎవరి ఇళ్లూ కూల్చరని హామీ ఇచ్చిన ఎమ్ పి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)** గొల్లపూడి ప్రాంతంలో రామరాజు నగర్, పాత రైల్వే కట్ట దగ్గర నివాసం వుంటున్న తమ ఇళ్లు రైల్వే అధికారులు తొలగించకుండా చూడాలని ఆ ప్రాంత నివాసితులు పదుల సంఖ్యలో మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి వారి బాధ వెల్లబోసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ఎవరికీ అన్యాయం జరగదని పాత రైల్వే కట్ట నివాసితులకు ఎంపి కేశినేని శివనాథ్ అభయం ఇచ్చారు. రామరాజునగర్ స్వయంగా వచ్చి అక్కడ పరిస్థితిని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ముందుగా ఈ సమస్యకు తాత్కలిక పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని...ఆ తర్వాత శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఎవరు అధైర్య పడవొద్దని.. ధైర్యంగా వుండాలని ఎవరి ఇళ్లు కూల్చరని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాలకృష్ణ, గొల్లపూడి మండలం మాజీ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, మండల మాజీ ఎంపిపి జగన్ మోహన్, నివాసితులు మురళీకృష్ణ, మన్ బోల్, రాజా, భాస్కర్, యల్లాయమ్మ, రాహేలమ్మలతో పాటు తదితరలు పాల్గొన్నారు.

## సీ ఎస్ పురం మాజీ కోఆప్షన్ సభ్యులు హాజీ వారి వివాహ వేడుకల్లో టిడిపి శ్రేణులు



**కనిగిరి అక్టోబర్ 29 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ హాజీ మలన్ సతీమణి శ్రీమతి ఖతిజా దంపతుల కుమారుడు బర్ ఖుర్ దార్ హాజీ మలన్ నెల్లూరు జిల్లా చౌడేపల్లి గ్రామ వాస్తవులు శ్రీమతి , శ్రీ షేక్ సి ఎఫ్ జానీ భాష ల కుమార్తె నూర్ ఎ చష్మి ఆసిఫా ల రిసెప్షన్ వేడుకలు మంగళవారం సి ఎస్ పురం లోని ఆర్ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ రిసెప్షన్ వేడుకలలో పామూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ షంషూర్, హాజీ గౌస్, పామూరు మండల మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ మొహిద్దీన్ పాల్గొని వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## విజయవాడ, విశాఖపట్నంలో పది నిమిషాల డెలివరీతో దీపావళి షాపింగ్‌ను ఆహ్లాదంగా మారుస్తున్న బిగ్‌బాస్కెట్

**కస్టమర్‌లు వీలైనంత తక్కువ సమయంలో కిరాణాకు మించి పండుగ అవసరాలను తీరుస్తుంది**

bigbasket
A TATA Enterprise

**విజయవాడ, అక్టోబర్ 29 (వార్తప్రభ ప్రతినిధి)** ఫుల్ –స్టాక్ త్వరిత వాణిజ్య సంస్థగా మారుతోన్న బిగ్‌బాస్కెట్, తమ కస్టమర్ల ఇంటి ముంగిటకు కేవలం కిరాణా సామాగ్రిని మాత్రమే కాకుండా మరిన్నింటిని తీసుకువస్తోంది. ఈ మార్పు టైర్ 2 మార్కెట్‌లలో శీఘ్ర వాణిజ్య ఆఫర్‌లను విస్తరించడంలో బిగ్‌బాస్కెట్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, ఇక్కడ కస్టమర్‌లు వీలైనంత తక్కువ సమయంలో అగ్ర శ్రేణి బ్రాండ్‌ల నుండి నాణ్యమైన ఉత్పత్తులను విస్తృతంగా సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నారు.దీపావళి సమీపిస్తున్నందున, కస్టమర్‌లకు అద్భుతమైన రీతిలో వివిధ రకాల ఉత్పత్తులను అందించడం ద్వారా పండుగ సీజన్‌ను మరింత వైభవంగా జరుపుకోవడానికి, కేవలం 10 నిమిషాల్లోనే వస్తువులను డెలివరీ చేస్తుంది. రాబోయే నెలల్లో క్రోమా నుండి సరికొత్త ఎలక్ట్రానిక్స్ మరియు గృహోపకరణాల వరకు, మాటెల్, హాస్బ్రో, లెగో మరియు బే బ్లేడ్ వంటి బ్రాండ్‌ల బొమ్మలు, అలాగే టాటా క్లిక్ నుండి దుస్తులు వంటివి అందించటానికి బిగ్‌బాస్కెట్ సిద్ధంగా ఉంది.దీని గురించి బిబి రిటైల్ మార్కెటింగ్ హెడ్ రాగాలీన శ్రీపాద మాట్లాడుతూ "టైర్ 2 మార్కెట్లు మాకు చాలా ముఖ్యమైనవి. మా టైర్ 2 కస్టమర్‌ల నుండి 10 నిమిషాల్లో డెలివరీ చేయబడిన విస్తృత శ్రేణి ఉత్పత్తుల పట్ల వారు చూపుతున్న ఉత్సాహాన్ని చూసి మేము సంతోషంగా వున్నాము. ఈ దీపావళి వేళ, బంగారం, వెండి నాణెములు, హోమ్ డెకర్ , డ్రై ఫ్రూట్స్, గిఫ్టింగ్ శ్రేణి సహా దీపావళికి అవసరమైన అన్ని వస్తువులను 10 నిమిషాలలో మీ ఇంటి వద్ద అందించేందుకు కట్టుబడి వున్నాము. ఈ దీపావళి షాపింగ్ అనుభవాన్ని సౌలభ్యం మరియు విలువతో సాటిలేనిదిగా చేయడానికి మేము అంకితభావంతో ఉన్నాము" అని అన్నారు. ప్రఖ్యాత బ్రాండ్‌ల నుండి అత్యుత్తమ శ్రేణి డీల్‌లు మరియు 10 నిమిషాల డెలివరీతో, బిగ్‌బాస్కెట్, భారతదేశం అంతటా ఉన్న కస్టమర్‌లకు మరింత సౌకర్యవంతంగా మరియు మరింత ఉత్తేజకరమైన అనుభవాలను అందిస్తూ, పండుగ షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచిస్తుంది.

## ముందు జాగ్రత్తలతో పక్షవాతంను నిరోధించండి

● డాక్టర్ ఎన్. శరత్ చంద్రకుమార్, న్యూరాలజిస్ట్

**గుంటూరు టౌన్ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)** నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి నలుగురిలో ఒకరు పక్షవాతం బారిన పడుతున్నారని, ముందు జాగ్రత్తల ద్వారా చాలామందిని ఈ పక్షవాతంబారి నుండి రక్షించవచ్చునని, న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎన్. శరత్ చంద్ర కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం "ప్రపంచ పక్షవాత నిరోధక దినం" సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా... "పక్షవాతం– రకాలు– కారణాలు –లక్షణాలు, చికిత్స పద్ధతులు "అనే అంశంపై నిర్వహించిన శాస్త్రీయ అవగాహన సభలో డాక్టర్ శరత్ చంద్ర కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు .సమావేశానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ శరత్ చంద్ర కుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మన దేశంలో ఆరోగ్య పరిరక్షణలో అవగాహన లోపం వల్లఎంతోమంది పక్షవాతం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజ జీవన విధానంలో చోటు చేసుకున్న మార్పులు, ఆహారంలోని మార్పులు, ధూమపానం, మద్యపానం గుట్కా వంటి చెడు అలవాట్లు, అధిక బిపి, షుగర్లు, వృత్తిపరమైన, సమాజపరమైన మానసిక ఒత్తిడి ,ఆందోళనలు పక్షవాతమునకు దారితీస్తున్నాయన్నారు. ముఖ్యంగా పక్షవాతంలో రెండు రకాలు ఉంటాయని... మెదడులోని రక్తనాళాలలో రక్తం గడ్డకడితే వచ్చే పక్షవాతంను ఇస్కీమిక్ స్ట్రోక్ అంటారని ,మెదడులోని రక్తనాళాలు చిట్లితే వచ్చే పక్షవాతమును హేమరేజిక్ స్ట్రోక్ అంటారని అన్నారు. పక్షవాతం బారిన పడిన వెంటనే వైద్యుని సంప్రదిస్తే చికిత్స ద్వారా ...చాలావరకు సాధారణ ఆరోగ్య స్థితికి తేవచ్చునని ,నిర్లక్ష్యం చేస్తే చికిత్స సంపూర్ణ ఫలితాలను ఇవ్వలేదన్నారు .ప్రజలు శాస్త్రీయ అవగాహనతో పక్షవాతంనుండిరక్షణ పొందాలన్నారు .రోజు వ్యాయామం చేయడం, ఆహార నియమాలు పాటించటం ,బీపీ షుగర్లను నియంత్రణలో ఉంచుకోవడం, చెడు




అలవాట్లకు దూరంగా ఉండటం వంటి చర్యల ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. సమావేశంలో పాల్గొన్న సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.సేవకుమార్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా పక్షవాతంపై శాస్త్రి అవగాహన సభలు, సదస్సులు జరుగుతున్నాయని... ప్రజల్లో పక్షవాతంపై శాస్త్రీ అవగాహన కల్పించాలన్నదే ఈ సభలు, సమావేశాల ప్రధాన లక్ష్యమన్నారు .ఇలాంటి సమావేశాల్లో ప్రజలు కూడా అధిక సంఖ్యలో భాగస్వాములై ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు .సభాధ్యక్షులు టీ .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో శాస్త్రీయ అవగాహన రాహిత్యం వల్లనే అనేక అనారోగ్య సమస్యలకు ప్రజలు గురవుతున్నారని, తమ స్వచ్ఛంద సంస్థలు శాస్త్రీయ అవగాహన కల్పించేందుకే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజారోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు .సమావేశంలో ఎస్. హెచ్. ఓ. మేనేజర్ పి .నిర్మల రాణి, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మహమ్మద్ ఇమ్రాన్, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి సతీష్, కోశాధికారి టీవీ సాయిరాం, సభ్యులు సుబ్రహ్మణ్యం ,శివాజీ సాంబశివరావు ,చావా లక్ష్మి, విమల కుమారి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు .

## బీజేపీ, తెదేపా, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు వెళ్దాం

● కూటమినేతల సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)** పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) కూటమినేతలు, కార్యకర్తలతో భవానిపురం లోని ఎన్డీఏ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుజన చౌదరి మాట్లాడుతూ పశ్చిమ ప్రజలకు, కార్యకర్తలకు నిరంతరం అండగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల విజయ దిపం పేరుతో సరికొత్త కార్యక్రమాన్ని రూపొందించామని పదిమంది విశ్రాంత ఐఏఎస్ ల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీలు, ప్రైమరీ పాఠశాలల్లో పర్యటించి ప్లే స్కూల్ చిన్నారులకు, బాల బాలికలకు, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం, గర్భిణీ స్త్రీలకు అందించవలసిన పోషకాహారం మరియు సులభతరమైన కాన్పుల కోసం మెటర్నటీ వైద్యశాలలను కుడా ఏర్పాటు చేస్తున్నామని సుజనా తెలిపారు. ఎన్నికల్లో భారీ విజయాన్ని అందించిన పశ్చిమ ప్రజలందరూ పది




తరాలు గుర్తుంచుకునేలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, సేవకుడిలా పని చేస్తానని ఎమ్మెల్యే సుజనా హామీ ఇచ్చారు. అందరం కలిసి సమన్వయంతో కలసి ముందుకెళ్దాం అన్నారు. ఈ సందర్భంగాటిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ ఎన్నికల్లో 47 వేల పైచిలుకు మెజారిటీ ఇచ్చిన పశ్చిమ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి పనిచేస్తున్నారని అన్నారు. పశ్చిమంలో విద్యా, వైద్యం, త్రాగునీరు, ప్రసూతి వైద్యశాలలు , క్రీడా ప్రాంగణాల అభివృద్ధి కి సుజనా చౌదరి కట్టుబడి ఉన్నారని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కూటమినేతలు షేక్ బాజీ, పైలా సోమినాయుడు, బుల్లా విజయ్, మల్లెపు విజయలక్ష్మి, గుడివాడ నరేంద్ర రాఘవ, డివిజన్ల అధ్యక్షులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఏసిఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ తో భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ భేటీ

కపిల్ ను సన్మానించిన ఎంపి కేశినేని శివనాథ్



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోల్స్ కోట్ ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసెందుకు వచ్చిన భారత్ క్రికెట్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.. గురు నానక్ కాలనీలోని కేశినేని శివనాథ్ నివాసంలో కపిల్ దేవ్ మంగళవారం కలవటం జరిగింది. ఎంపి కేశినేని శివనాథ్ కపిల్ దేవ్ కి సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించటంతో పాటు శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు.



అనంతరం ఎంపి కేశినేని శివనాథ్ ఏపి క్రికెట్ కి సంబంధించి కపిల్ దేవ్ తో చర్చించారు. ఏసిఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే విశాఖ– విజయనగరం మధ్యలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఎంపి కేశినేని శివనాథ్ , కపిల్ దేవ్ ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు వెళ్లారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగబాబు అజాతశత్రువు

● విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొణిదల నాగబాబు అజాత శత్రువని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు.భవానిపురంలోని ఎన్డీఏ కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పిఏసి సభ్యులు కొణిదల నాగబాబు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి)



ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కొణిదల నాగబాబు విశేషమైన కృషి చేశారన్నారు. అజాతశత్రువుగా పేరు పొందిన నాగబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన మరెన్నో పుట్టినరోజులను జరుపుకోవాలని ఉన్నత శిఖరాలను, అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు రాజా నాయుడు, కృష్ణ ప్రసాద్, తమ్మిన లీల ప్రసాద్, గన్ శంకర్, కూరాకుల సురేష్, బత్తుల వెంకటేష్, ప్రదీప్ రాజ్, ఆకుల శంకర్, బాధర్ల శివ, ముద్రబోయిన దేవకి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్కంఠ పోరులో విజేతగా నిలిచిన చీరాల జట్టు,



**రెడ్డిగూడెం అక్టోబర్ 29 (వార్తప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట తండాలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి చీరాల టీం – 30 వేలు (దాత : ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు), రెండో బహుమతి విశాఖపట్నం – 25 వేలు (దాత :బాణావతు నాగు), మూడో బహుమతి పశ్చిమ గోదావరి – 20 వేలు( దాత :బాణావతు రమేష్), నాలుగో బహుమతి మేడారం – 15 వేలు (దాత :గోపి, వెంకయ్య) గెలుపొందారు. విజేతలకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె విజయబాబు, తెలుగు యువత విజయవాడ పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మారగాని స్వామి, భరోతు నాగరాజు, మాన్సన్, ప్రణయ్, సుకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో భరోసా కల్పిస్తున్న టిడిపి సభ్యత్వం

● మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం, అక్టోబర్ 29 (వార్తప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం మండలం జి. పెదపట్నం, హెచ్. పెదపట్నం, కొత్తూరు గ్రామాలలో నాల్గవ రోజు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో 100 రూపాయలు పెట్టి సభ్యత్వం తీసుకుంటే రెండు సంవత్సరాల పాటు దాని కాలపరిమితి ఉంటుందని ఈ రెండు సంవత్సరాలలో సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణిస్తే 5 లక్షలు మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. అలాగే తక్షణ సాయం కింద మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు.గతంలో 2 లక్షలు ఉన్నా భీమాని 5 లక్షలకు పెంచి కార్యకర్తలపైన ఉన్నా ప్రేమని పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చేతల్లో చూపించారన్నారు. కేవలం 100/–రూపాయలతో 5 లక్షల భీమా కల్పించడం ఒక్క తెలుగుదేశానికి సాధ్యమైందాన్నారు. పెదపట్నం, కానూరు గ్రామాల రైతులు వరి రెండో పంట ఉండేలా చర్యలు తీసుకోవాలని గోపు సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. దానికి ఆయన స్పందిస్తూ సమస్యను రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెబోయిన సత్యనారాయణ,క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, యూనిట్ ఇంచార్జ్ మీనవల్లి నాగేశ్వరరావు,గడిదేశీ రవి, దాసి విజయ్ కుమార్, బస్వాని ఏడుకొండలు, కాకర కాంతారావు, కొక్కిలిగడ్డ శ్రీను, వీరవల్లి శ్రీను, పసుపులేటి నాగరాజు, కొక్కిలిగడ్డ వీర్లంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మెదడు వ్యాధి బాధితులకి లక్షా యాభై వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్త ప్రభ ప్రతినిధి)** తూర్పు నియోజకవర్గం 7వ డివిజన్ నేహ్రూ నగర్ శిఖామణి సెంటర్ కి చెందిన కొండవీటి అనిల్ మెదడు సంబంధిత వ్యాధి కి ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్నాడు. సీఎంఆర్ఎఫ్ కి ఎంపి కేశినేని శివనాథ్ సాయంతో ఆర్జీ పెట్టుకోగా, మంజూరైన లక్షా యాభైవేల రూపాయల చెక్కును ఎంపి కేశినేని శివనాథ్ మంగళవారం గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో కొండవీటి అనిల్ కుటుంబ సభ్యులు బి.కార్తీక్ , కె.భగత్ చందు కి అందజేశారు. సిఎంఆర్ ఎఫ్ మంజూరు అయ్యే విధంగా సాయం చేసి ఆదుకున్నందుకు వారు ఎంపి కేశినేని శివనాథ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**కలువాయి అక్టోబర్ 29 (వార్తప్రభ)** మండలంలోని తెలుగు రాయపురం గ్రామం ఎస్సీ కాలనీ నందు వెంక టగిరి నియోజకవర్గం శాసనస భ్యులు కురుగుండ్ల రామ కృష్ణ సహకారంతో మంగళవారం సీసీ రోడ్లు నిర్మాణానికి టిడిపి నాయకులు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కలువాయి మండల టిడిపి కన్వీనర్ గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు మాజీ పెంచలకొన ట్రస్ట్ బోర్డు మెంబర్ చల్లా రఘురామి రెడ్డి గంగవరపు చంద్రమౌళి గుండపనేని హరిబాబు పెంచలయ్య మరియు తెలుగురాయపురం గ్రామ నాయకులు రాం నారాయణ రెడ్డి సుబ్బారెడ్డి శ్రీనివాసులు రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 2047 కల్లా ప్రపంచంలోనే భారతదేశాన్ని శక్తివంతమైన ఆర్థిక దేశంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దారు

- విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)
- రోజ్ గార్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు
- ఉద్యోగలకు నియామక పత్రాలు అందజేత

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు ముఖ్యంగా డిఫెన్స్ రంగంలో మన దేశం మరింత ధృడంగా ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కానుంది. వికసిత్ భారత్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తి చేయాలనే తలంపు ప్రధానమంత్రి మోదీ ఎన్నో కార్యక్రమాలు యువత కోసం ప్రవేశపెట్టారు. ప్రపంచంలో భారతదేశాన్ని 2047 కల్లా ఒక శక్తివంతమైన ఆర్థిక దేశం ప్రధాన మంత్రి మోదీ తీర్చిదిద్దుతారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ రైల్వే ఆడిటోరియం లో పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన (పి.ఎం.ఆర్.వై) ప్రధాన మంత్రి రోజ్ గార్ మేళా ట్రాంచ్ -1 (ఫేస్ -2) కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావు తో ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించిన మొత్తం 185 మందికి నియామక పత్రాలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఇవ్వటం జరిగింది. విజయవాడ పరిధిలో 151 మంది పోస్టల్ డిపార్ట్మెంట్, రైల్వే స్ నుండి 10 మంది,స్కూల్ అఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 15 మంది , ఎఫ్.సి.ఐ నుండి 6 గురు, ఐ.వో.బి నుండి 3 గురికి నియకపత్రాలు అందించటం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగస్తులకి ఎంపి కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం నిత్యావసర వస్తువులు ఎగుమతి చేసే స్థాయికి భారత్ దేశం ఎదిగింది.. శక్తివంతమైన భారత దేశ నిర్మాణం కోసం రోజ్ గార్ మేళాలో అపాయింట్ మెంట్ లెటర్స్ పొందినవాళ్లు పనిచేయాలని పిలుపునిచ్చారు . ప్రధాని నరేంద్ర మోడీ యువ భారత్ చెయ్యటం లో ఎమ్.ఎస్.ఎమ్.ఈ , రోజ్ గార్ మేళా, సిల్క్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇక వడోదరా టాటా వారి ఆధ్వర్యంలో ఎయిర్ క్రాఫ్ట్ యూనిట్ ను ప్రారంభించటం జరిందని తెలిపారు. తప్పకుండా 2047 లో ప్రపంచ దేశలలో మన దేశం ఆర్థిక దేశం గా ప్రధాన మంత్రి మోడీ నాయకత్వం లో అవుతుందన్నారు..దేశ వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా ద్వారా 51 వేల మందికి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేయటం జరిగిందని తెలిపారు. రోజ్ గార్ మేళాలో నియమాక పత్రాలు అందుకుంటున్న ఉద్యోగులు చాలా అదృష్ట వంతులు..వీరికి సిల్క్ డెవలప్ మెంట్ ఇండియా ద్వారా శిక్షణ పొందుతారని తెలిపారు. కర్మయోగి ప్రారంభ కింద 1400 కోర్సులు శిక్షణ తీసుకుంటారన్నారు..గతంలో ఉద్యోగంలో చేరే వారికి ఇలాంటి శిక్షణ వుండేది కాదు. శిక్షణ లో మీరు సాంకేతికంగా కూడా నైపుణ్యం సాధించి దేశాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.







ప్రజలు కట్టే ట్యాక్స్ తోనే మనం జీతాలు తీసుకుంటున్నాం మన జీవితాలు వాళ్లు కట్టే ట్యాక్స్ మీదే ఆధాపడి వున్నాయి..అందరూ ప్రజా సేవలో నిమగ్నమై వుండాలన్నారు.అనంతరం ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో పలు రంగాలు ధృఢంగా అవుతున్నాయన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ, రోజ్ గార్ మేళా కార్యక్రమాలతో యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే రోజు 51 వేల మందికి ఉద్యోగాల నియామక పత్రాలు ఇవ్వటం ఎప్పుడు చూడలేదని..ఇదొక రికార్డ్ అని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విజయవాడ రీజనల్ పోస్ట్ మాస్టర్ జనరల్ దేవి రెడ్డి శ్రీధర్ మూర్తి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే.ప్రకాష్, రైల్వే డి.ఆర్.ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ , బి.ఎస్.ఎన్.ఎల్ మేనేజర్ ఎం. శేషాచలం పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పటిష్టవంతం- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)**అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం చూపేలా జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పటిష్టవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగం (పిజిఆర్ఎస్) క్రింద వివిధ జిల్లాలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార పురోగతి, ఫ్రీ హెూల్డ్ లాండ్స్ వెరిఫికేషన్, వాటర్ టాక్స్ కలెక్షన్ అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార పురోగతి వివరించారు.ప్రజల నుండి అందిన అర్జీలు గడువులోగా సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటున్నామని, గడువు దాటినవి ఏమీ లేవని, ముఖ్యంగా రీఓపెన్ తగ్గించుటకు తాసిల్దార్లు తదితర అధికారులు వారికి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, అర్జీ దారులతో మాట్లాడి వారి సమస్యలు లోతుగా తెలుసుకొని, అర్జీదారుకి సంతృప్తి కరంగా సమగ్ర పరిష్కారం చేయుటకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆదేశించినట్లు తెలిపారు. పరిష్కారమైన వాటికి ఇస్తున్న ఎండార్స్మెంట్లు అప్లోడ్ చేయడంతో పాటు అర్జీదారునికి అందేలా కృషి చేస్తున్నట్లు, తద్వారా రీఓపెన్ చాలా వరకు తగ్గించుటకు కృషి చేస్తున్నామన్నారు. వాటర్ టాక్స్ కలెక్షన్ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గ్రీవెన్స్ సెక్షన్ సూపర్డెంట్ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# యాటమాంసం పై హిట్ స్ప్రే

- మాంసం ప్రియుల ఆరోగ్యం పై ఆందోళన

**మచిలీపట్నం అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి ఒక్కరి ఇండ్లల్లో వారానికి రెండు, మూడు సార్లు నాన్ వెజ్ తింటూ ఉంటాం. వారాంతరం ఆదివారం నాడు మాంసాహార వంటకాలు చేసుకుంటారు. కొందరు వారానికి ఒక్కసారైనా యాట మాంసం కూరను వండుకుని తింటుంటారు. శుభకార్యాలు, ఆశుభకార్యాలు, పుట్టినరోజు వేడుకలలో యాట మాంసంతో భోజనం పెట్టడం కుటుంబాల యొక్క ఉన్నత స్థితికి నిదర్శనం గా భావిస్తుంటారు మరికొందరు. ఇటీవల కాలంలో విందులకు, వేడుకలకు, సంబరాలకు పొట్టేలు(పోతు) మాంసం ఎక్కువగా వినియోగిస్తూ ఉంటారు. అయితే మచిలీపట్నం పరిసర ప్రాంతాలలో మాంసం ప్రియులకు బిగ్ షాక్ ఇచ్చారు కొంతమంది యాట మాంసం విక్రయదారులు. నగరంలో పలు యాట మాంసం దుకాణం నిర్వహిస్తున్న వ్యాపారులు వినియోగదారులకు అందించే యాట మాంసం గురించి తెలిస్తే హవక్కవుతారు వినియోగదారులు.మటన్ కొట్టు నిర్వహించే యజమానులు కొందరు మాంసం కట్ చేసే సమయంలో ఈగల వాలుతున్నాయని, ఈగలను నివారించేందుకు మాంసం పై హిట్ (ఈగల, దోమల నివారిణి) స్ప్రే చేస్తున్నారు. పరాసుపేట మటన్ షాపులలో హిట్ ఉన్న దృశ్యం ఓ విలేకరి కెమెరాకు చిక్కింది. మాంసం పై హిట్ స్ప్రే చేయటం వలన ఆ మాంసం తిన్న మనుషుల ఆరోగ్యం దెబ్బతింటుంది. హిట్ స్ప్రే చేసిన మాంసం భుజించడం వలన శరీరంలో తీవ్ర దుష్ప్రభావం కలిగిస్తుందని, కొన్ని సమయాలలో క్యాన్సర్ వంటి రోగాలు బారిన పడటం గ్యారెంటీ అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు హిట్ స్ప్రే చేసిన మాంసం భుజించడం వల్ల అనారోగ్య బారిన పడిన సందర్భాలు కూడా ఉన్నాయి.దోమలు, ఈగల నివారణకి ఉపయోగించే హిట్ స్ప్రే పై గదిలో హిట్ స్ప్రే చేసిన కొన్ని గంటల వరకు గదిలోకి వెళ్లకూడదు, స్ప్రే చేసిన సమయంలో దానిని పీల్చకూడదని గమనిక లో బాటిల్ పై రాసి ఉంటుంది. అయినా సరే యాట మాంసం విక్రయదారులు కొందరు వాటిని మాంసం పై స్ప్రే చేస్తున్నారు. యాట మాంసం పై హిట్ స్ప్రే చేయడం వినియోగదారులలో ఆందోళన కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజా ఆరోగ్యాలతో ఆటలాడే మాంసం వ్యాపారులలో పరిశుభ్రతపై అవగాహన కల్పించి యాట మాంసం పై హిట్ స్ప్రే చేయకుండా చూడాలని, అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ హిట్ స్ప్రే చేసే యాట మాంసం విక్రయ దారులను కఠినంగా శిక్షించాలని, మాంసం ప్రియులు, ప్రజలు కోరుకుంటున్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ నేపధ్యంలో మంగళవారం తేదిన 1వ ట్రాఫిక్ పోలీసులు వమొత్తం 30 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత రైల్వే కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 30 మందికి ఒక్కొక్కరికి రూ.10 ,000/- చొప్పున జరిమానా విధించారు.ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నగర ప్రజలను హెచ్చరించారు.

## పశ్చిమ ఎన్డీయే కార్యాలయంలో ఘనంగా కొణిదల నాగబాబు పుట్టినరోజు వేడుకలు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు, కొణిదల నాగబాబు పుట్టినరోజు సందర్భం గామాజీ కేంద్ర మంత్రివర్యులు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) చేతుల మీదగా జనసేన పార్టీ 47 డివిజన్ అధ్యక్షులు గౌరీ శంకర్ ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా యలమంచిలి సత్యనారాయణ( సుజనా చౌదరి) మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కొణిదెల నాగబాబు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అడ్డురి శ్రీరామ్, టిడిపి నాయకులు బిజెపి నాయకులు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు రాజా నాయుడు కృష్ణ ప్రసాద్ తమ్మిన.లీల గన్ .శంకర్ కూరాకుల సురేషు బత్తుల వెంకటేశు ప్రదీప్ రాజ్ ఆకుల శంకరు బాదర్ల శివ ముద్రబోయిన దేవకి తదితరులు పాల్గొన్నారు .

## ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఇంద్రకీలాద్రి పై దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం లో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) పరిశీలించారు. ఆలయ ఈవో కేఎస్ రామారావు , ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈవో కార్యాలయంలో ఎమ్మెల్యే సుజనా మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన దుర్గగుడి మాస్టర్ ప్లాన్ ను పరిశీలించామని ఆలయ అభివృద్ధికి అవసరమయ్యే సలహాలను, సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. అధికారుల, ప్రజాప్రతినిధుల అందరి సమన్వయంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేశామన్నారు. త్వరలో జరగబోయే భవాని దీక్ష విరమణలు కూడా విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. భవానీలకు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో అమ్మవారి ఆశీస్సులతో ఇంద్రకీలాద్రిని, పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.వెస్ట్ ను బెస్ట్ గా మార్చి ఆదర్శ నియోజవర్గంగా తీర్చుదిద్దుతామని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలిపారు. అనంతరం దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈవో కేఎస్ రామారావు సుజనా కు స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనాలను అందజేశారు.

## ప్రజల్లో మనోధైర్యం కల్పిస్తూ భరోసా యిస్తున్న టిడిపి సభ్యత్వం



**కనిగిరి అక్టోబర్ 29 వార్త ప్రభ ప్రతినిధి** కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో పామూరు మండలం పామూరు పట్టణంలో మంగళవారం పామూరు 269 బూత్ ఇంచార్జ్ షేక్ ఫత్తు మస్తాన్ సారధ్యంలో పట్టణంలోని ముస్లిం సోదరులు పామూరు పట్టణ ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, షేక్ మోబినా మౌలాలి, షేక్ హాజీ గౌస్ మాచర్ల రహిమాన్, షేక్ మస్తాన్, సయ్యద్ నాయాబ్ రసూల్ (బుడే భాయ్) టిడిపి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ దురదృష్టవశాత్తు ఇంటి పెద్ద కు ఏదైనా ప్రమాదం జరిగితే టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి 5 లక్షలు భీమా సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, టిడిపి సభ్యత్వంతో ప్రజలలో భరోసా కల్పించే విధంగా ప్రణాళికలు చేశారని వారు కొనియాడారు.

## రైతులకు భూసార పరీక్ష పత్రాలు అందజేత



**చేజర్ల అక్టోబర్ 29 (వార్తాప్రభ)** మండలంలోని యనమదల చిత్తలూరు గ్రామ రైతు సేవా కేంద్రాల్లో పోలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో వరి విత్తనాలు రకాలు ఎప్పుడు వేసుకోవాలో తెలిపారు. నారుమడి యాజమాన్యం వివరించారు.కేఎన్ఎం -1638 ఆర్ఎన్ఆర్ -15048 విత్తనాలు నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 లోపు నారు పోసుకోవాలని తెలిపారు.25 రోజుల నారును నాటుకోవాలని అన్నారు.భూసార పరీక్షా పత్రాలు యనమదాలలో రైతులకు అందచేసి వాటి గురించి మండల వ్యవసాయ అధికారి వివరించారు.

## కదలండి-కలపండి



భుజం భుజం తట్టండి
చేయి చేయి కలపండి
జగదైక కుటుంబమని
చెలిమితోడ మెలగండి
విభేదాలు వీడండి
విద్రోహాలు మానండి
జగతి ప్రగతి కోసమే!
మనసు పెట్టి నడవండి
వివాదాలు తరమండి
విశ్వశాంతి కోరండి
సమ సమాజం కొరకు
సతతం కృషి చేయండి
ప్రేమగుణం చాటండి
వైరాన్ని పోగొట్టండి
క్షమాపూలు వెదజల్లి
శాంతిని స్థాపించండి
సమైక్యతకు పూనండి
కదలండి! కదలండి!!
కదం తొక్కి కదలండి!
దేశ రక్షణ కోసం
సైనికుల్లా కదలండి!
సత్యమునే పలకండి
అహింస బాట పట్టండి
దైనందిన జీవితాన
భగవంతుని కొలువండి

**-గద్వాల సోమన్న**
9966414580

## గంగవరపు మురళి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు

### తెదేపా సభ్యత్వం నమోదు కు స్వచ్ఛందంగా ముందుకొస్తున్న ప్రజలు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలుగుదేశం నాయకులు గంగవరపు మురళీమోహన రావు చెప్పారు. మంగళవారం సితార సెంటర్ వద్ద టిడిపి నాయకులు గంగవరపు మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు, ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో మంచి ఆదరణ కనబడుతోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకే తెలుగుదేశం సభ్యత్వం తీసుకోవడం కోసం ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని చెప్పారు. అలాగే రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ను గెలిపించాలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బెవర సాయి సుధాకర్ ,నర్రా వంశీ, దాసరి సోమ శేఖర్, ఎన్ రెడ్డి గౌరీ, పచ్చవ మల్లికార్జున, షేక్ నాగుల్ మీరా, కొండా వెంకటేశ్వరావు, గంగవరపు లోకేష్ ,చంద్రు అఖిల్, శేఖర్ ,పయ్యావుల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పశువులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ క్యాంపు నిర్వహణ

**చేజర్ల అక్టోబర్ 29 (వార్తాప్రభ)** బుధవారం ఉదయం 8:30 కి మండలంలోని పాతపాడు గ్రామం నందు పశువులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని పెల్లేరు పశువైద్యాధికారి కృష్ణ ప్రసాద్ తెలిపారు.పై కార్యక్రమం లో పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయడం గొర్రెలు మేకలకి నట్టల నివారణ మందులు తాపడం వ్యాధి గ్రస్త పశు వులకు తగు చికిత్స చేసి మందులు పంపిణీ చేయడం పశు యాజమాన్యం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

### రాష్ట్ర మున్సిపల్ మినిస్టర్ పొంగూరు నారాయణ చేతుల మీదుగా.........

## ప్రైస్ అవార్డు ను అందుకున్న విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మెప్మా వారి ఆధ్వర్యం లో జరిగిన ప్రైస్ అవార్డ్స్ 2023-24 పురస్కారాలలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ మంత్రి పొంగూరు నారాయణ చేతులు మీద ప్రైస్ అవార్డు ను విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ ధ్యాన చంద్ర మంగళవారం ఉదయం తుమ్మల్లపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం లో అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో మెగా అండ్ మిలియన్ ప్లస్ సిటీస్ కేటగిరీ లో విజయవాడ నగరపాలక సంస్థ కు ఈ అవార్డు దక్కింది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు నేషనల్ అర్బన్ లైవలిహుడ్ మిషన్ లో భాగం గా, ప్రధాన మంత్రి స్ట్రీట్ వెండార్స్ ఆత్మనిర్భర్ నీధి ద్వారా వీధి విక్రయదారులకు రుణ సదుపాయామ్ కల్పించినందున విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ ధ్యాన చంద్ర ఈ ( పెర్ఫార్మనాస్ రికగ్నిసిషన్ ఫర్ యాక్సెస్ టు ఫైనాన్సియల్ ఇంక్లూషన్ అండ్ స్ట్రీట్ వెండార్స్ ఎంపవర్మెంట్) అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ సపోర్ట్ టు అర్బన్ స్ట్రీట్ వెండార్స్ వీధి వ్యాపారస్థుల యాక్ట్ 2014 ద్వారా 17114 వీధి వ్యాపారస్థులను గుర్తించారని, అందులో వారు సమర్పించిన గుర్తింపు కార్డ్స్ ల ఆధారంగా 16771 కు వీధి వ్యాపారస్థుల గుర్తింపు కార్డును ఇచ్చారని, ఇంకా 343 వారికీ సరైన గుర్తింపు కార్డ్స్ ల ఆధారంగా వారికి కూడా వీధి వ్యాపారస్థుల గుర్తింపు కార్డును ఇవ్వనున్నారని, అందులో 9428 అర్హులైన వీధి వ్యాపారస్థులలో 9200 వీధి వ్యాపారస్థులకు పి ఎమ్ ఎస్ వి ఏ నిధి పథకం, 6748 ఇతర రుణ సదుపాయం కల్పించారని, మొత్తం 16203 వీధి వ్యాపారస్థులకు, దాదాపు 97% వారికి రుణ సదుపాయం కల్పించారని అన్నారు. మిగిలిన వారికి కూడా త్వరతీగతిన రుణ సదుపాయం కల్పిస్తున్నాం అని కమిషనర్ అన్నారు. పేదరిక నిర్మూలనకు ఆంధ్ర రాష్ట్ర కేంద్ర సహకారాలతో విజయవాడ నగర పరిధిలో అర్హులైన అందరికీ విజయవాడ నగరపాలక సంస్థ తోడు ఉంటుందని అన్నారు.

## 51 వ,డివిజనులో కొండప్రాంతంలో కుంగిన మెట్లు పునర్నిర్మాణం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**51వ డివిజన్లోని రాయన చిట్టిబాబు వీధి పితాని అప్పలస్వామి వీధి కొండపైన సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పూర్తిగా కృంగిపోయిన మెట్లను కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ గారు ప్రత్యేక చొరవ చూపి మంగళవారం పనులను పూజ కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు. అలాగే మెట్లు కాలువ పనులు త్వరితగతిన పూర్తయ్యాలా చూడాలని అధికారులు కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేసారు .ఈ కార్యక్రమంలో పిళ్ళా ఆనంద్ కుమార్, వెంపాడ దుర్గారావు(బుజ్జి) , గోగుల నాగరాజు, వివిఎంసి అధికారులు, కాంట్రాక్టర్, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ సమాజ సేవలో భాగమవ్వాలి!

- పొదలకూరు పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదానం.
- నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు.




**పొదలకూరు అక్టోబర్ 29 (వార్తాప్రభ)** ప్రతి పోలీస్ సమాజ సేవలో భాగమవ్వాలని నెల్లూరు గ్రామీణ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస రావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఆర్అండ్బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన పోలీసుల మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సబ్ డివిజన్ పరిధిలో కోవూరు, ముత్తుకూరు, మనుబోలు, పొదలకూరు పట్టణాల్లో ఇప్పటి వరకు 600 మంది దాతలతో రక్తదాన శిబిరాలు నిర్వహించా మన్నారు. యువత, పోలీసులు, డ్రైవర్లు, విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. దాతలకు డీఎస్పీ చేతుల మీదుగా పండ్ల రసాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. రోడ్డు ప్రమాదాల వలనే ఎక్కువగా రక్తం పోయి మరణాలు సంభవిస్తున్నాయని కావున ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ను, కారు డ్రైవింగ్ చేసేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. పోలీసులు కూడా సేవా కార్యక్రమాల్లో భాగంగా సమాజానికి ఉపయోగపడే విధంగా రక్తదాన శిబిరాల్లో రక్తదానం చేసి ఎంతోమందిని కాపాడుతున్నారని పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. పోలీసులు తమ ఆరోగ్యం చక్కగా కాపాడుకోవాలని, విధి నిర్వహణలో ఒత్తిళ్లు ఉండటం సహజమని, ఆరోగ్యం కూడా ప్రాధాన్యమైనదేనన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాంబాబు, ఎస్ఐ హనీఫ్, సీ.హెచ్.సీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నజ్మా సుల్తానా, టీడీపీ మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, తెదేపా నాయకులు, పోలీసు సిబ్బంది అక్తర్ బాష, రఫీ, షరీఫ్, రామ కోటయ్య, శ్రీనివాసులు, మాల్యాద్రి, మదర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# రిటైల్ రంగంలో సూపర్ బజార్ ఒక బ్రాండ్

పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాది



**కాకినాడ, అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** కాకినాడ నగరంలో రిటైల్ రంగంలో సూపర్ బజార్ ఒక బ్రాండ్ అని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. మంగళవారం కాకినాడ వచ్చిన ఆయన సూపర్ బజార్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ప్రెసింగి ఆదినారాయణకు శుభాకాంక్షలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మల్లాడి మాట్లాడుతూ కాకినాడలో విలువలున్న రిటైల్ విభాగాల్లో సూపర్ బజార్కు ఒక మంచి పేరు ఉందని దాని నిలిపేందుకు స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)తో కలిసి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే సూపర్ బజార్లో సుమారు 1300 మంది సభ్యత్వం కలిగిన సభ్యులు ఉన్నారని వారందరూ నెలకు కిరాణా ఖర్చులు మాదిరిగా అతి తక్కువలో వెయ్యి రూపాయల లోపుగా కొనుగోలు చేసి సంస్థను ప్రోత్సహించాలని సూచించారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు చెందిన వస్తు సామాగ్రి సరఫరాలో ముందుగా సూపర్ బజార్ను సంప్రదించి అక్కడ వస్తువులు లేని పక్షంలో బయట కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ను వారు సూచించిన మార్గాల్లో పలు రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేస్తానని చెప్పారు. అనంతరం సూపర్ బజార్ సిబ్బందిని కృష్ణారావు, వనమాడిలకు ఆదినారాయణ పరిచయం చేశారు.

# ఎంకి పెళ్ళి సుబ్బి చావుకే !

- ప్రజల అభ్యంతరాలు గాలికి.
- వైన్ షాపులతో ఇక్కట్లు.



బైపాస్ రోడ్డులో సాగర్ థియేటర్ ప్రక్కన పవన్ వైన్స్ వద్ద పరిస్థితి.

**చల్లపల్లి: అవనిగడ్డ: అక్టోబర్ 29(వార్తాప్రభ ప్రతినిధి)** ఎంకి పెళ్ళి సుబ్బి చావుకొచ్చింది అన్నచందంగా నూతన మద్యం పాలసీ పలువురిని మనోవేదనకు గురిచేస్తుంది. నివాసగృహాలు ,అభ్యంతర ప్రదేశాలలో వ్యాపారులు మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం వివాదాలకు కారణమవుతోంది. కొన్నిసార్లు ఘర్షణ వాతావరణం నెలకొని స్థానికులు, ఆ దారిలో రాకపోకలు సాగించేవారు ఇక్కట్లకు గురవుతున్నారు. రద్దీగా ఉండే రోడ్డుపైనే మందు షాపు ముందు ఇతరులకు ఇబ్బందికరంగా తమ వాహనాలను నిలిపివేసి నింపాదిగా తమ పనికానిచ్చుకుని వచ్చే వరకు ప్రజలు నిరీక్షించాల్సిన దుస్థితి. అదేంటని ఎవరైనా అడిగితే అడిగిన వారికి దబిడిదిబిడే. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే అంతా ప్రశాంతం అనడం సర్వసాధారణంగా మారిందన్నది స్థానికుల అభియోగం. లాభార్జనే లక్ష్యంగా స్థానికుల అభ్యంతరాలను తుంగలో తొక్కి వ్యాపారులు ఏర్పాటు చేసిన మద్యం షాపుల కారణంగా ఆ పరిసర ప్రాంతాల్లో మందుబాబులు చేస్తున్న విన్యాసాలు ఒక్కోసారి జనం సహనాన్ని పరీక్షించేలా ఉంటున్నాయి. నూతన మద్యం పాలసీ ప్రారంభం నుంచే తమ ఆవాస ప్రాంతాలలో మద్యం షాపుల ఏర్పాటును వ్యతిరేకించి వివిధ రూపాల్లో ఆందోళన వ్యక్తం చేస్తూ పలువురు సంభందిత అధికారులకు వినతిపత్రాలు అందించి తమ గోడు వెళ్ళబోసుకున్నా పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. స్థానికుల అభ్యంతరాలను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా మద్యం వ్యాపారులకు కొమ్ము కాస్తున్నట్లున్న కొందరు అధికారుల వ్యవహారశైలిని పలువురు తప్పుబడుతున్నారు. ప్రశాంతంగా ఉంటున్న తమ నివాస ప్రాంతాల మధ్య కొందరు స్వార్ధంతో ఏర్పాటు చేసి నిర్వహిస్తున్న మద్యం షాపుల కారణంగా ఏక్షణం ఏం జరుగుతుందోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ సూచనలను సైతం పక్కకుపెట్టి , ప్రజలకు ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులు కలిగిస్తున్న మద్యం వ్యాపారాలపై సంభందిత ఉన్నతాధికారులైనా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి పరసారత్నం ను పరామర్శించిన రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



**తిరుపతి : అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** మాజీ మంత్రి పరసారత్నం గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడన్న విషయం పులివర్తి నాని ద్వారా తెలుసుకున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు. తిరుపతి పర్యటనలో ఉన్న మంత్రి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహా యాదవ్, చంద్రగిరి ,శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలు పులివర్తి నాని, బొజ్జల సుధీర్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి పరసారత్నం ను ఆయన స్వగృహంలో పరామర్శించారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మంత్రి వారితో కలిసి న్యూ బాలాజీ కాలనీలోని స్వగృహంలో ఆయనను పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్యు సేవలపై ఆరా తీసి త్వరగా కోలుకొని తిరిగి పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనను కలిసిన వారిలో శ్రీధర్ వర్మ తో పాటుగా తెదేపా నాయకులు ఉన్నారు.

# పట్టణ అభివృద్ధి సమస్యలపై రివ్యూ మీటింగ్



**బెల్లంపల్లి అక్టోబర్ 29 (వార్తాప్రభ ప్రతినిధి)** బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో పట్టణ సమస్యలపై, మున్సిపల్ కమిషనర్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ జక్కుల శ్వేత మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, శానిటేషన్,మంచి నీటి సమస్యలపై చర్చించినట్లు ఆమె పేర్కొన్నారు... ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్,అధికారులు డిఈ సాయికిరణ్, టిపిఓ చంద్ర శేఖర్, ఎస్సై వైకుంటం,మేనేజర్ చిట్టీ బాబు, ఆర్వో ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.....

# అడవికి పొంచి ఉన్న పెను ముప్పు

- వన్యప్రాణుల జీవన్మరణ పోరాటం - డంపింగ్ యార్డ్ గా మారిన ఫారెస్ట్ బఫర్ జోన్ - చార్మినార్ రేకుల కంపెనీ విషపూరిత వేస్టేజ్ సైతం అక్కడే
- అటవీ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):–** కొండపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఆర్ఎస్ నెంబర్ – 1లోని అటవీ శాఖ బఫరింగ్ జోన్ చెత్త డంపింగ్ యార్డ్ గా మారింది. అటవీ శాఖ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి వన్యప్రాణుల జీవన్మరణ పోరాటం చేస్తున్నాయి. చార్మినార్ రేకులలో వాడే విషపూరిత వ్యర్థాలను సైతం ఇక్కడ డంపింగ్ చేయడం దానివలన అక్కడ పచ్చదనం అడవి జంతువులు కనుమరుగవుతున్నాయి. గత ప్రభుత్వంలో అటవీ శాఖ పరిధిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరపడంతో భారీ ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. అప్పట్లో అది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పలువురు అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు ఆ గోతులను పూడ్చేందుకు అధికారులు డంపింగ్ యార్డ్ గా మార్చారు. మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను అక్కడ డంప్ చేసి నిప్పు పెడుతున్నారు. ఆ ఘాటు పొగకు పచ్చని చెట్లు నాశనం అవుతున్నాయి. అంతేకాకుండా అడవి జంతువులైన కోతులు, జింకలు, నెమళ్లు సైతం పారిపోయి జనావాసాల్లో దర్శనమిస్తున్నాయి. కొండపల్లిలో కోతుల బెడద పెరగడానికి ఇదే ప్రధాన కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫారెస్ట్ బఫర్ జోన్ ను డంపింగ్ యార్డుగా మార్చేందుకు అనుమతి ఎవరిచ్చారు? అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ అనుమతి లేకుండానే చెత్త, చార్మినార్ రేకుల కంపెనీ వ్యర్థాలను డంప్ చేసి నిప్పు పెట్టి పర్యావరణాన్ని నాశనం చేస్తుంటే అటవీ శాఖ అధికారులు ఏం చేస్తున్నారు? ఎందుకు మౌనంగా ఉన్నారో? తెలియాల్సి ఉంది. దీనిపై ప్రభుత్వం విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన బాణసంచా స్వాధీనం

రెండ్రోజుల క్రితం కొండపల్లిలో టాస్క్ ఫోర్స్ దాడులు

పట్టుబడిన బాణసంచా ఏమైనట్టు....?



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 (వార్తా ప్రభ ప్రతినిధి):–** దీపావళిని పురస్కరించుకుని కొండపల్లికి చెందిన కొంతమంది వ్యాపారులు అనుమతి లేకుండా అక్రమంగా ఇళ్ల మధ్య బాణసంచా సామగ్రిని భారీ ఎత్తున అక్రమంగా నిల్వ చేశారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు రెండ్రోజుల క్రితం దాడులు చేసి సుమారు లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. కాగా స్వాధీనం చేసుకున్న బాణాసంచాను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకుంటే పోలీసులు రహస్యంగా ఎందుకు దాచిపెట్టాల్సి వచ్చిందో? అర్థం కాని ప్రశ్న. దీని వెనుక కొంతమంది సమాజంలో మేము కూడా కీలకం అంటూ ముసుగు ధరించి వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న వ్యక్తులు ఉన్నారని భోగట్టా. ముసుగు వీరుల మాయలో పడుతున్న ప్రభుత్వ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై ఈ విషయం మీడియాకు తెలియనీయకుండా రహస్యంగా దాచాలనుకోవడం వారి అవివేకానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. బాణసంచా విషయంలో ఇబ్రహీంపట్నం పోలీసులు, రాజకీయ నాయకులు, ముసుగు వీరులు కలిసి ఆ వ్యాపారులతో కుమ్మక్కైనందు వల్లే మీడియాకు తెలియకుండా దాచాలని చూశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు స్వాధీనం చేసుకున్న బాణసంచాను ప్రభుత్వానికి అప్పగించారా? లేక తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా తలోకొంత పంచేసుకున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాణసంచా నిల్వ చేసేందుకు విక్రయించేందుకు అనేక ప్రభుత్వ శాఖల అనుమతి తప్పనిసరి. కాగా కొండపల్లిలో ఎలాంటి అనుమతులు లేకుండా నివాసాల మధ్య నిల్వ ఉంచిన బాణసంచా ఎవరిది? అంత పెద్ద మొత్తంలో ఎందుకు నిల్వ ఉంచాల్సి వచ్చింది? దాని వెనక ఉన్నది ఎవరు? ఇప్పటివరకు ఎలాంటి కేసు ఎందుకు నమోదు చేయలేదో? అన్నింటికీ ఇబ్రహీంపట్నం పోలీసులు సమాధానం చెప్పాల్సి ఉంది.

# బూడిద కాలుష్య నివారణలో విటిపియస్ అధికారుల నిర్లక్ష్యం

**కాలుష్యం పై ప్రజా పోరు -నేడు ర్యాలీ**

**డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట గళం ఫోరం.**



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 29(వార్తా ప్రభ ప్రతినిధి):–** డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట గళం ఫోరం ద్వారా రాబోయే రోజుల్లో బూడిద కాలుష్యం పై ప్రజా పోరు నిర్వహించటం జరుగుతుందని నేడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుంచి విటిపియస్ పాత గేటు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బూడిద కాలుష్యం పై డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట గళం ఫోరం తరుపున బుడిద సమస్యలపై వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. బూడిద కాలుష్యం నివారణకు డాక్టర్ ఎన్ టి పి ఎస్ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని , కళ్ళల్లోకి బూడిద చేరి వాహనదారులు కిందపడి ఆక్సిడెంట్లు అవుతున్నాయని ఈ బూడిద కాలుష్యం వల్ల చర్మ వ్యాధులు శ్వాస కోశ ,కిడ్నీ ,క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన జబ్బులు వస్తున్నాయని డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ యాజమాన్యం కంటి తుడుపు చర్యలు తప్ప శాశ్విత నివారణకు చర్యలు తీసుకోకపోవడం వల్లే కాలుష్యం మరింత పెరిగి ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలుష్య నియంత్రణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో స్వచ్ఛందంగా ప్రజలు యువకులు మహిళలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈరోజు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఇబ్రహీంపట్నం సిపియం మండల కార్యదర్శి యం మహేష్, సిపిఎం నాయకులు ఎ విఠల్ రావు, ఎం సిపిఐయు రాష్ట్ర నాయకులు గొల్లపూడి ప్రసాద్, జనసేన పార్టీ మండలాధ్యక్షుడు పోలిశెట్టి తేజ,జూపూడి బూడిద బాధితురాలు సుగుణ, యం సిపిఐ యు నాయకులు కే బసవయ్య , తులసి ప్రసాదు, కాసిం తదితరులు పాల్గొన్నారు

# సోమశిల దక్షిణ కాలవను త్వరలోనే పూర్తి చేస్తాం

- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**పొదలకూరు అక్టోబర్ 29 (వార్తాప్రభ)** పాతిక ఏళ్ళుగా అసంపూర్తిగా ఉన్న సోమశిల దక్షిణ కాలువను తామే పూర్తి చేస్తామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు .మంగళవారం మండలంలోని అమ్మవారిపాలెం సమీపం వద్ద ఫారెస్ట్ క్లియరెన్స్ లేక అసంపూర్తిగా ఆగి ఉన్న దక్షిణ కాలువను ఆయన పరిశీలించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు, ఆయా గ్రామాల రైతులు,నాయకులతో కాలువ సత్వర నిర్మాణం పై చర్చించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ గతంలో 20 ఎళ్ళుగా ఎవరు పట్టించుకోని సోమశిల దక్షిణ కాలువను టీడీపీ హయంలో తానే 2018లో తిరుపతి నాయుడు పల్లి వద్ద అటవీ అనుమతులు లేక ఆగివున్న కాలవ పనులను,తమ హయాంలో సైఫాన్ నిర్మించి, అమ్మవారి పాలెం వరకు వరకు కాలువను తీసుకొచ్చామని అన్నారు. తర్వాత వైసిపి ప్రభుత్వం దక్షిణ కాలువను పూర్తి చేయడంలో విఫలమైందన్నారు. ఏ రోజు రైతుల గురించి గానీ సాగునీటి కాలువల గురించి గానీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తామే తిరిగి సోమశిల దక్షిణ కాలువను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఇందుకోసం 650 మీటర్లు పొడవుతో సుమారు 7 ఎకరాలు భూసేకరణ అవసరమవుతుందని దీనికోసం తమ సొంత నిధులు రూ 10 లక్షలు అలాగే కాలువను కూడా తామే ఒక కాంట్రాక్టర్ సాయంతో ఉచితంగా తవ్విస్తామన్నారు. ఒక బ్రిడ్జి నిర్మాణం అవసర మవుతందని అది కూడా తామే చేపడతామన్నారు. భూ సేకరణలో భాగంగా రైతులకు చెల్లించే నష్టపరిహారాన్ని దాతలు ముందుకొస్తే చందాలు వేసుకొని చెల్లించేలాగా రైతులు ఓ స్వచ్ఛంద నిర్ణయానికి వచ్చారు.

# అన్వితను ఆశీర్వదించిన కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్.




**కైకలూరు అక్టోబర్ 29 (వార్తా ప్రభ)** రాచపట్నం గ్రామంలో మానికొండ శాంతరాజు శ్రీమతి శాంతప్రియ దంపతుల ఏకైక కుమార్తె అన్విత పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎన్డీయే కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్, తెలుగు నవ గర్జన పార్టీ ఇంఛార్జి ఈశ్వర్, గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు మానికొండ రాజారావు,ఈద చంటి,పెరుమాళ వెంకటేశ్వర్లు, పెరుమాళ గిరీష్, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

# భూ-సమస్యలపై రెవెన్యూ సదస్సులు!

మరుపూరులో రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆర్డీఓ అనూష కుమారి



**పొదలకూరు అక్టోబర్ 29 (వార్తాప్రభ)** భూముల రీ–సర్వే లో జరిగిన అవకతవకలను సరి చేయడం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఆర్డీఓ నాగ సంతోష్ అనూష కుమారి అన్నారు. మంగళవారం పొదలకూరు మండలంలోని మరుపూరు గ్రామ సచువాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రీ–సర్వే జరిగిన గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు అర్జీల రూపంలో తీసుకొని సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. పొరపాటుగా పేర్లు నమోదు అయిన వాటిని కూడా పరిశీలించి భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలియజేశారు. పలువురు రైతులు అర్జీల రూపంలో వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివకృష్ణ, వీఆర్వో గుణశేఖర్, సచివాల సిబ్బంది, టిడిపి నాయకులు కే ప్రభాకర్ రెడ్డి, కే శ్రీనివాసులు రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 9,10, తేదిలలో అయ్యప్ప స్వామి అంబళ్ల పూజ



**పొదలకూరు అక్టోబర్ 29 (వార్తాప్రభ)** పట్టణంలోని స్థానిక శ్రీ వినాయక మరియు కామాక్షితాయి సమేత రామలింగేశ్వర దేవాలయంలో వెంచేసి ఉన్న శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అంబళ్ల పూజ కార్యక్రమం సందర్భంగా అయ్యప్ప సేవాసమితి సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పంప్లేట్ ఓపెన్ చేసి స్వాములుకు అందజేశారు. రేపు నెల నవంబర్ 9వ తేది రాత్రి అంబళ్ల పూజ, 10వ తేది ఉదయం శాస్త్రపూజ, మధ్యాహ్నం 12:30 అన్నదానం, రాత్రి విద్యుత్ దీపాలంకరణ, మేళతాలాలతో, బాణాసంచి వేడుకలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలనుండి ఈ అంబళ్లపూజ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పొదలకూరు చుట్టుపక్కల నుండి అయ్యప్పలు, పట్టణంలో ప్రజలు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిధంగా ఈ నెల 9వ తేది నుండి శివాలయం ప్రాంగణంలో అయ్యప్ప మాల, గోవింద మాల, దుర్గా మాల, వేసిన స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి భక్తులు ఆర్ జయమూర్తి రెడ్డి, మొలబంటి. రాము(స్వర్ణ),కి అదేవిధంగా వారికీ సహకరించిన అందరికి అయ్యప్ప సేవాసమితి సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కంకిపాడు అక్టోబర్ 29 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన టింకిపాడులోని పద్మావతి నగర్, బీ.బీనగర్ లో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పంచాయతీరాజ్ శాఖ డి.ఇ శ్రీనివాసరావు, ఏఈ వెంకటేశ్వరరావు, క్వాలిటీ చెకింగ్ అధికారులు పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో పాటిస్తున్నటువంటి సిమెంటు, ఇసుక, కంకర్ తగు పాలులో ఉన్నాయా లేవా? శాంపుల్స్ స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టే కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పులి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 14న జాతీయ లోక్ ఆదాలత్



**గిద్దలూరు, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 14, 2024వ తేదీన జరుగుతుందని గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఛైర్మన్ ఏ. ఓంకార్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గిద్దలూరు కోర్టు పరిధిలోని న్యాయవాదులకు,పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు,మునిసిపల్ అధికారులకు,బ్యాంకు అధికారులకు, మరియు టెలిఫోన్ డిపార్ట్మెంట్ అధికారులకు ఈరోజు న్యాయమూర్తి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన తెలియజేశారు. హైవేలపై ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు హితవు పలికారు. జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పోస్టర్లను జడ్జి పోలీస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ మాట్లాడుతూ రాజీపడదగిన క్రిమినల్ కేసుల్లో కక్షిదారులకు అవగాహన కల్పించి, వారి కేసులను రాజీ చేసుకునేలా చూడాలని, తద్వారా ఇరుపక్షాలు సంతోషపడతారని తెలియజేశారు. సివిల్ కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భరణం కేసులు, టెలిఫోన్ కేసులు, బ్యాంకుల ప్రీలిటిగేషన్ కేసులు, రాజీ చేసుకోవాలని జడ్జి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, న్యాయవాది సంగీతరావు ఏ. జి. పి, న్యాయవాదులు పి. రాజశేఖర్ రెడ్డి ,కె.హిమ శేఖర్ రెడ్డి,జె. రంగమోహన్, కే. పోలయ్య, ఎం. పిచ్చయ్య యాదవ్, కే. జనార్దన్ రాజు, షేక్ ఆదిల్, కంభం ఇన్స్పెక్టర్ కే. మల్లికార్జున,గిద్దలూరు ఇన్స్పెక్టర్ కె.సురేష్ రాచర్ల ఎస్సై పి.కోటేశ్వరరావు, బేస్తవారిపేట యస్.ఐ. యస్.వి.రవీంద్రా రెడ్డి, అర్ధవీడు ఎస్సై బి.పవన్ కుమార్,కోమరోల్ యస్.ఐ.జి నరసింహారావు, కంభం హెడ్ కానిస్టేబుల్, కోర్టు కానిస్టేబుల్స్ , గిద్దలూరు తాహసిల్దార్ ఎం.ఆంజనేయ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ జూనియర్ టెలికం ఆఫీసర్ పి. రాజేష్ కుమార్, ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ ఎం శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, గిద్దలూరు నగర పంచాయతీ మేనేజర్ బి.వి.రంగారావు, నగర పంచాయతీ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.కె జె.ఖాదర్ వలీ పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన మల్లాడి



**కాకినాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** సినీనటుడు, పద్మవిభూషణ్ అవార్డుగ్రహీత చిరంజీవిని జనసేన నాయకులు,మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ 2024 సంవత్సరానికి సంబంధించి అక్కినేని నాగేశ్వరరావు జాతీయ అవార్డుకు మెగాస్టార్ చిరంజీవి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ఈ అవార్డు కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిధిగా పాల్గొనగా, కాకినాడ సిటీకి చెందిన మల్లాడి రాజేంద్రప్రసాద్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. అవార్డు ప్రదానోత్సవ అనంతరం చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసిన మల్లాడి తమ ట్రస్టు ద్వారా కాకినాడ జిల్లాలోని కూటమి నాయకులకు కార్యకర్తలకు విద్య, వైద్య పరంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా,ప్రజలకు మరింత సేవ చేయాలని చిరంజీవి అభినందనలు తెలియచేశారు.

# దానాలన్నిటిలోకెల్లా అన్నదానం గొప్పది

● వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా రవితేజ జన్మదిన వేడుకలు.



**గుంటూరు, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆనంగి రవితేజ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక కాకుమాను వారి తోట 5వ లైన్ నందు గల యానాది కాలనీ లో నివసిస్తున్న నిరుపేదలకు దుప్పట్లు బియ్యం మరియు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగినది. నిరుపేదలు నివసించే కాలనీలో భోజనం ఏర్పాటు చేయడం వల్ల అక్కడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అని ట్రస్ట్ ఛైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం మన పరిసర ప్రాంతాలలో నివసించే నిరుపేదలకు ఒక పూట అన్నం పెట్టడం చాలా మంచి కార్యక్రమం మనమందరం కూడా నెలలో కొంత డబ్బులు కేటాయించుకుని వాటితో మనకి వీలైనంతవరకే నిరుపేదలకు అన్నదానం చేయడం వల్ల వారి ఆకలి తీర్చిన వారు అవుతాం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా అన్నదానం కార్యక్రమంలో భాగస్వామి అవ్వడం చాలా అవసరం ట్రస్ట్ సభ్యులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కోనంకి మురళీకృష్ణ, మెదిగల సురేష్, ఉమేష్ చంద్ర మరియు కుమార్ పాల్గొన్నారు.

# ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం, పట్టభద్రుల ఓట్లు నమోదు ప్రక్రియ కార్యక్రమం



**గన్నవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం, తేలప్రోలు లో ముమ్మరంగా తెలుగుదేశం పార్టీ సాధారణ సభ్యత్వం క్రియాశీలక సభ్యత్వాలు తెలుగుదేశం పార్టీ నాయకులు చేపట్టారు.. గ్రామంలోని పట్టభద్రులను గుర్తించి రానున్న ఎమ్మెల్సీ ఎలక్షన్లకు ఓటు నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ, తెలుగు యువత నాయకులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉంగుటూరు మండలం అధ్యక్షులు ఆళ్ల కృష్ణారెడ్డి, ఉంగుటూరు మండల తెలుగు యువత నాయకులు వంగా అయ్యప్ప రెడ్డి, తెలుగుదేశం పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు అలుగోజి నాగబాబు, ఆదర్శ రైతు నాయకులు మాగంటి రంగారావు, తేలప్రోలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మనోజ్ రెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సదస్సులో 7 దరఖాస్తులు



**ఆగిరిపల్లి, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** బొద నపల్లి లో మంగళవారం నిర్వహించిన రీ సర్వే గ్రామ సదస్సులో 7 దరఖాస్తు వచ్చినట్లు తాసిల్దార్ పి ఎన్ వి ప్రసాద్ తెలిపారు. సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సదస్సులో రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ పెనుమల మరియన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ యూనస్ ,రెవిన్యూ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో కోటి రూపాయల వ్యయంతో శివాలయం నిర్మాణం

● 20, వేలు విరాళం అందించిన నూలు నరసింహారావు



**హనుమాన్ జంక్షన్, అక్టోబరు 29 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో నిర్మాణమవుతున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దేవస్థానంకు హనుమాన్ జంక్షన్ కు చెందిన అన్నపూర్ణ ఏజెన్సీస్ అధినేత నూలు నరసింహారావు. 20,000 /- రూపాయలు విరాళం అందించారు. నిర్మాణ కమిటీ ఛైర్మన్ గూడవల్లి చిన్నా, వీరమాచినేని నాగయ్య , కొల్లి వెంకట్రావ్ లకు దేవాలయ ప్రాంగణంలో మంగళవారం అందజేశారు. ఈ దేవాలయం నిరాటంకంగా కొనసాగుతూ నవంబర్ 20 వ తేదీన ప్రతిష్టకు సిద్ధమవుతుంది. దాత నూలు నరసింహారావు మాట్లాడుతూ బాపులపాడు గ్రామంలో శివాలయం నిర్మించాలన్న ఆలోచన రావటం అభినందించదగ్గ విషయమని అన్నారు.

# మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం

● వరదల సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమయస్ఫూర్తితో పని చేశారు

● గత ప్రభుత్వం విధించిన ఆశీలును పూర్తిగా రద్దు చేస్తున్నాం ● ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** గత టిడిపి హయాంలో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక బాబు జగజీవన్ రామ్ భవనము నందు నందిగామ పురపాలక కార్యవర్గ సమావేశంలో ఎంఎల్ఏ సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు. దానికి కావలసిన విధంగా మౌలిక వసతులు సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన ఇంటింటికి కులాయి వంటి పనులను గత ఐదేళ్ల వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కౌన్సిలర్లు, అధికారుల అందరి సహకారంతో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. రెండు దశాబ్దాల కాలంలో ఎన్నడూ చూడని అకాల వర్షాలు, వరదల వలన నియోజకవర్గం అతలాకుతలమైందని అన్నారు. ఆ సమయంలో అధికారులు సమయస్ఫూర్తితో పని చేశారని అభినందించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసిందని అన్ని పనులు కార్యరూపం దాలుస్తున్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో చిరు వ్యాపారులపై కొరడా జులిపించిన ఆసీలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేసేది దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలో అన్ని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేయటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జీజీహెచ్ లో ప్రపంచ పక్షవాత దినోత్సవం







**కాకినాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి నందు న్యూరాలజీ, న్యూరో సర్జరీ విభాగం తరుపున ప్రపంచ పక్షవాత దినోత్సవ సందర్భంగా రోగులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా డిఎంఈ ప్రిన్సిపాల్ డాక్టర్. నరసింహం, సూపరింటెండెంట్ డాక్టర్. లావణ్య కుమారి, వైస్ ప్రిన్సిపాల్ అడ్మిన్ డాక్టర్. విష్ణు వర్ధన్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీనివాసన్ ,వైస్ ప్రిన్సిపాల్ అకాడమిక్ డాకర్. ఎస్.ఎస్.శశి మేడం విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా అప్పాస ప్రెసిడెంట్, పూర్వ డిఎంఈ,విసీ,న్యూరోసర్జన్ డాక్టర్. బాబ్జీ సర్, రిటైర్డ్ ప్రొఫెసర్ హెచ్ వోడీ న్యూరాలజీ డాక్టర్ . శేషగిరిరావు,రిటైర్డు ప్రొఫెసర్ హెచ్ వోడీ న్యూరోసర్జరీ డాక్టర్. జి.మల్లేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి న్యూరాలజీ విభాగం తరపున అసోసియేట్ ఇంచార్జి ప్రొఫెసర్ డాక్టర్. ఎస్ఎం షరీఫ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. కె.రవి తేజ న్యూరోసర్జరీ విభాగం తరపున హెచ్ వోడీ డాక్టర్ ఎం.విజయ్ శేఖర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ .డికె.గిరి రావు అసిస్టెంట్ న్యూరో సర్జరి ప్రొఫెసర్స్ డాక్టర్. టి.గౌతమ్ హను ,డాక్టర్ .గ్రంధి ఆదిత్య డాక్టర్. గోపి కృష్ణ డాక్టర్. చంద్రశేఖర్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జనరల్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ . శ్రీనివాస్ సైకియాట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. వర ప్రసాద్ విచ్చేసినందుకు ధన్యవాదాలు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం - డా.కె.అప్పారావు

● యల్.బి.ఆర్.సి.ఈ లో యన్.యస్.యస్.యూనిట్ మరియు ఆంధ్రా హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్త దాన శిబిరం



**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** రక్తదానం ప్రాణదానంతో సమానం అని యల్.బి.ఆర్.సి.ఇ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అన్నారు. కళాశాలలో మంగళవారం కళాశాల యన్.యస్.యస్.యూనిట్, ఆంధ్రా హాస్పిటల్ భవానీపురం వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ను ప్రిన్సిపాల్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం చేయటం వల్ల ఆపదలో ఉన్న వారిని, పేద వారిని ఆదుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యవంతులుగా వున్న యువతీ, యువకులు స్వచ్ఛందంగా రక్త దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్త దానంలో ఉన్న అపోహలను తొలగిం చుకొని రక్తదానం చేయుటకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. కళాశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహి స్తున్నందుకు యల్.బి.ఆర్.సి.ఇ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, ఎల్.నరేంద్ర, ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి లను మరియు విద్యార్థు లను కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి 3 నెలలకు ఒకసారి రక్త దానం చేయడం వలన ఆరోగ్యానికి మంచిదన్నారు. అలాగే మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడానికి ఉపయోగపడుతుం దన్నారు. ఆంధ్రా హాస్పిటల్ డైరెక్టర్ డా.అచ్యుత బాబు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు రక్తం త్వరగా ఉత్పతి అవటానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. కళాశాల యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన వారికి, ఆస్పత్రి లో వివిధ కారణాల వలన చికిత్స పొందుతున్న వారికి తమ కళాశాల యన్.యస్.యస్.యూనిట్ ద్వారా ఎల్లవేళల సహాయం చేస్తున్నామని, రాబోయే రోజుల్లో కూడా కొనసాగిస్తామ ని తెలిపారు. ఈ కార్యక్రమంలో 70 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ ఎమ్.శ్రీనివాసరా వు పాల్గొన్నారు.

# కరెంటు రూపంలో ప్రజలపై భారం మోపిన ఏపీ సిఎం చంద్రబాబు నాయుడు

● సూపర్ సిక్స్ పథకాలు హామీలు అమలు చేయలేక నానా తంటాలు పడుతున్న సీఎం - జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి



**కంచికచర్ల,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** కంచికచర్ల మండల జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా టిడిపి ప్రభుత్వం దీపావళి కానుకగా కరెంటు మీద పెంచిన ఛార్జ్ ల డబ్బులతో గ్యాస్ సిలిండర్లు యిస్తున్న టీడీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జడ్పి టి సి వేల్పుల.ప్రశాంతి మాట్లాడుతూ కరెంటు పై అధిక చార్జీలు మోపి ఆ డబ్బులతో సూపర్ సిక్స్ లో భాగమైన మహిళలకు ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం చాలా దారుణమని ప్రజల అందరి ఇళ్లల్లో వెలుగుల నింపే పండగ దీపావళి కానీ నేడు ఆంధ్రప్రదేశ్ లో దీపావళి రూపంలో కరెంటు కష్టాలు మొదలయ్యాయని అందులో భాగంగానే ఒక యూనిటీ కి రూ1.60 పైసలు పెంచి నెలకు 200 రూపాయలు చొప్పున ప్రభుత్వం ప్రజలు పై భారాన్ని మోపడం దారుణం, అలాగే ఒక సంవత్సరానికి రూ 2400 రూపాయలను ప్రజలపై భారం మోపుతు ఉన్నారని ఒక చేత్తో ఉచితం ఇస్తూనే మరో చేత్తో కరెంటు చార్జీలు పెంచి అదనంగా ప్రజలపై భారం మోపడం దారుణమని అదేవిధంగా సామాన్య మధ్యతరగతి ప్రజలకు కూరగాయలు, పప్పు నూనెలు, నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతు ఉన్నాయని అదే విధముగా సామాన్యులకు ,రైతులకు వరద సహాయం అందించటంలో టీడీపీ ప్రభుత్వం విఫలం అయిందని కంచికచర్ల మండలంలోని మున్నేరు, కృష్ణానది పరివాహక ప్రాంతాలైన పెండ్యాల తదితర గ్రామాలైన కొత్తపేట గ్రామం తో పాటు వరద ముంపుకు గురై అయిన తొమ్మిది గ్రామాలలో ప్రజలు ఇళ్లల్లోకి నీరు వచ్చి మునిగాయని మీడియా రూపంలో ఘోషించిన నష్టపరిహారం అందించటం లో అధికార పార్టీ విఫలమైందని అధికార పార్టీ వారు అక్రమ ఇసుక రవాణా, అక్రమ మధ్య వ్యాపారం పై ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమం పై లేదని ఉచిత ఇసుక వ్యాపారస్తులకు కల్ప వృక్షం లా మారింది అని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారని ఈ సందర్భంగా ధ్వజమెత్తారు

# కాకినాడ నగరపాలక సంస్థకు రెండు అత్యుత్తమ పురస్కారాలు



**కాకినాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం కాకినాడ నగరపాలక సంస్థకు రెండు అత్యుత్తమ పురస్కారాలు ప్రకటించింది. పీఎం స్వనిధి కార్యక్రమం కింద ఎక్కువ మంది వీధి విక్రయదారులకు రుణాలు మంజూరు చేసినందుకు అవార్డుకి ఎంపిక చేశారు. 2021 నుంచి 2024 వరకు మొత్తం 17369 మందికి మూడు విడతల్లో రుణాలు కల్పించడం ద్వారా కాకినాడ నగరపాలక సంస్థకు ఈ పురస్కారం దక్కింది. అలాగే స్వనిధితో సమృద్ధి విభాగం కింద రుణాలు పొంది అభివృద్ధి చెందిన విభాగంలో నగరపాలక సంస్థకు ప్రథమ స్థానం దక్కింది. నగరంలో 52084 మంది కుటుంబ సభ్యులు అభివృద్ధి చెందినట్లు గుర్తించి పురస్కారం అందించారు. విజయవాడలోని తుమ్మపల్లి కళాక్షేత్రంలో జరిగిన సదస్సులో ఈ పురస్కారాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ చేతుల మీదుగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్ అందుకున్నారు. ఆయన వెంట టీపీఆర్ఓ కే శైలజ,మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు ఉన్నారు.

# పవర్ మిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3500 నోటు పుస్తకాల పంపిణీ



**నందిగామ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్క విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు కొరకు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య కోరారు. మంగళవారం స్థానిక శాసనసభ్యులు కార్యాలయంలో పవర్ మిక్ ఫౌండేషన్ సౌజన్యంతో విద్యార్థులకు ఉచితంగా 3500 నోటు పుస్తకాలను ఎమ్మెల్యే సౌమ్య పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు చేయూతనందించిన పవర్ మిక్ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పవర్ మిక్ ఫౌండేషన్ ప్రతినిధులు వాసిరెడ్డి శ్రీనివాస్, శిరీష,గిరి చందర్లపాడు జడ్పిటిసి సభ్యులు వాసిరెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలి



**నందిగామ,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** మండలంలో తొలగించిన మధ్యాహ్నం భోజన ఏజెన్సీ కార్మికులను వెంటనే విధులలోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ధర్నా చేపట్టిన ఏజెన్సీ కార్మికులు తొలగించిన వారిని వెంటనే విధులలో తీసుకోవాలని కోరుతూ విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలు నుంచి పని చేస్తున్న వారిని కనీసం చేసిన ఒక తప్పు కూడా చూపించకుండా కక్షపూరితతో ఏజెన్సీ కార్మికులను తొలగించారని అన్నారు. తొలగించిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులను వెంటనే తీసుకొని ఎడల అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చేయబడతామని గోపాల్ హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల ఏసోబు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, సిఐటియు నాయకులు షేక్ హుస్సేన్ మరియు మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

# కృతజ్ఞతలు తెలియజేసిన వెంపటి శ్రీకృష్ణ జనార్ధనరావు



**విస్సన్నపేట,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయం ఛైర్మన్ గా శివుని సేవకు శ్రీ కృష్ణ జనార్ధనారావు కు తిరువూరు కొలికిపుడి శ్రీనివాసరావు సిఫారసు చేయడం జరిగింది. ఆయన ఎమ్మెల్యేకు గౌతమ బుద్ధుని విగ్రహాన్ని అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పుట్టగొడుగుల పెంపకంపై క్షేత్ర పర్యటన





**మైలవరం,అక్టోబరు 29 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి గవర్నమెంట్ డిగ్రీకళాశాల బి.ఎస్సీ (Botany), హార్టికల్చర్ విద్యార్థిని, విద్యార్థులు విజయవాడ పరిధిలోని తను శ్రీ మష్రూమ్స్ కి క్షేత్ర పర్యటనకు వెళ్ళడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి మంగళవారం తెలిపారు. తనుశ్రీ మష్రూమ్స్ డైరెక్టర్ జయచంద్ గత 20 సంవత్సరాల నుంచి పుట్ట గొడుగుల ను పెంచుతూ, గ్రామాలలో నిరుద్యోగు లకు వీటి పెంపకంపై అవగాహన కల్పిస్తు న్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థుల కు బటన్, మిల్కీ మష్రూమ్స్, పేడ్డీ స్ట్రా (paddy Straw) పుట్టగొడుగుల అపెంప కంపై తర్ఫీదు ఇచ్చారు. పుట్టగొడుగులు bedding వేసే పద్దతి, స్పానింగ్ చేసే విధానము, ప్యూర్ కల్చర్, spawn విధానాలపై విద్యారులకు Hands on trainin తర్ఫీదు ఇచ్చారు. విద్యార్థి, విద్యార్థులు పుట్టగొడులను గ్రామాలలో చిన్న పరిశ్రమలగా కూడా పెంచుకోవచ్చు ని కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు డా.జె.రాముడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల హార్టీకల్చర్ అధ్యాపకులు డా. పుల్లారావు, గౌతమి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సు(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మీద అవగాహన సదస్సు



గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ వారి ఆధ్వర్యంలో కృతిమ మేదస్సు మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధి ఉపన్యాసకులుగా విచ్చేసిన కొత్తూరి అక్షయ కుమార్, విద్యా సంబంధ నిపుణుడు, స్మార్ట్ బ్రిడ్జి ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్, హైదరాబాద్ నుంచి విచ్చేశారు. ఈయన ప్రసంగిస్తూ ప్రస్తుత ప్రపంచం ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్ మీద నడుస్తుందని దానికి అనుగుణంగా నేటితరం విద్యార్థిని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను నేర్చుకోవాలని మరియు క్లౌడ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ప్రోగ్రామింగ్ లాంగ్వేజెస్ అన్నీ నేర్చుకున్న వారికి ప్రస్తుత పోటీ ప్రపంచములో అనేక అవకాశాలు ఉన్నాయని తెలియజేసారు. ఈ సందర్బముగా ఆయన విద్యార్థిని, విద్యార్థులతో కొన్ని అర్చర్యాత్మిక కార్యక్రమాలు చేపించారు. ఈ కార్యక్రమములో యు.జి. మరియు పి.జి. విద్యార్థిని, విద్యార్థులు ఉచ్ఛాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్, కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ యల్.ఆర్.కే. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్ మెంట్ సెల్ కమిటీ మెంబెర్స్ వి. నాగేంద్ర కుమార్, డాక్టర్ ఆర్.ఎన్.ఎ. ప్రసాద్, ఎం. జేసు బాబు, ఎ. గ్రీష్మ, డి.విమల కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్బాల్ టోర్నమెంట్లో గోల్డ్ మెడల్ సాధించిన డా. కేకేఆర్ గౌతమ్ విద్యార్థిని ప్రతిభ..




గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : ఈ నెల 26 నుండి 28 వరకు మార్టేరు, పెనుమంట్ర మండలం, పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ యు – 17 బాస్కెట్బాల్ పోటీలలో కృష్ణాజిల్లా జట్టు గోల్డ్ మెడల్ సాధించుటలో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని జి. ప్రణతి ప్రాధాన్యత వహించి.. ఈ టీమ్ విజయానికి చాలా కృషి చేసి మొదటి స్థానాన్ని సాధించారనీ అభినందనీయమని ప్రిన్సిపాల్ పి. లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. ఇంతటి ఘనమైన ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను మరియు కోచ్ మడక సత్య అన్వేష్ లను మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి మరియు ప్రశాంతి లు అభినందించారు.

# వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డిను పరామర్శించిన వైసీపీ అగ్ర నేతలు..



గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : గత కొంతకాలంగా అనారోగ్యంతో వైద్య సేవలు అందుకుంటున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డిని మంగళవారం వైయస్సార్సీపి రాష్ట్రనేతలు స్థానిక రాజేంద్రనగర్ లోని ఆయన ఇంటి వద్ద పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.. అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకుంటున్న ఏపీ వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎన్ వి ఎస్ నాగిరెడ్డిని పరామర్శించి, ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర నేత సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు మెరుగ నాగార్జున, అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కన్వీనర్ దేవినేని అవినాష్ లు.. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు నాగిరెడ్డిను పరామర్శించేందుకు వచ్చామని.. ఎటువంటి రాజకీయ కారణాలు లేవని స్పష్టం చేశారు. కేవలం నాగిరెడ్డి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నామనీ తెలియజేశారు.

# ఆనందోత్సాహాల మధ్య ప్రజలు దీపావళి జరుపుకోవాలి..

- బాణాసంచా దుకాణాలను అధికారులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాలాజీ..
- అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.. అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్..





గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : దీపావళి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. స్థానిక దొండపాడు కాలువ సెంటర్ వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. బాణాసంచా దుకాణాలు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించి అత్యవసరంగా ప్రమాదాలు నివారించేందుకు తగిన నీటి వనరులు ఉండాలని, ఇక్కడ సమీపంలో కాలువ నుండి ఫైర్ ఇంజన్ తో నీటి సరఫరా డెమో కలెక్టర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య పరిస్థితి ఎదుర్కునేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. సమీప కరెంటు పోల్స్ నుండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు సిబ్బందిని విధుల్లో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, సహాయ ఫైర్ అధికారి జే ఆంజనేయులు, తాసిల్దారు వీ రామకోటేశ్వరరావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు



గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : గుడివాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు ఆదేశించారు. మంగళవారం స్థానిక పురపాలక కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో మున్సిపల్ ఆర్డి నాగ నరసింహారావు తో టెలి కాన్ఫరెన్స్ పట్టణంలోని సమస్యలకు చర్చించారు. అనంతరం కమిషనర్ మీడియా తో మాట్లాడుతూ.. పట్టణాన్ని సుందరవదనంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అధికారులు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి స్వరంచ్‌పై టిడిపి గుడివాడ అధిష్టానం చిన్న చూపు ఏంటి - సర్పంచ్ కాకరాల

- తన పంచాయితీలో పనులు చేస్తున్నప్పటికి పోటో కల్ పాటించరా
- సియం చంద్రబాబుకు గుడివాడ టిడిపి నాయకులపై పిర్యాదు చేస్తా



గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడానికి తన జీవితాంతం పనిచేస్తు, ఎన్నో కేసులు పెట్టించుకుని టిడిపి స్వరంచ్‌గా ఉన్నప్పటికి కనీసం తన గ్రామంలో పనులు ప్రారంభానికి తనను అహ్వానించకుండా పార్టీ నాయకులు వ్యవహరించడం, గ్రామంలో పనులు చేసే సయమంలో గ్రామ స్వరంచ్ అయిన నాకు సమాచరం ఇవ్వకుండ పోటోకల్ కూడ పాటించకుండా పనులు ప్రారభించడం బాదకరమాని గుడివాడ డివిజన్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, వెంకటరాఘవపురం సర్పంచ్ కాకరాల సుబాష్‌చంద్రబోసు(సురేష్) అవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బైపాస్‌రోడ్డులోని వెష్ణవి టవర్స్‌లోని అయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ నందివాడ మండలంలోని వెంకటరాఘవపురంలో సోమవారం పనికి ఆహర పథకంలో సుమారు 7లక్షల రూపాయిలతో రోడ్లు పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వచ్చి ప్రారంభించడం సర్పంచ్ అయిన నాకు అవమానం అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నేత్రతంలో పనిచేస్తున్న కొంత మంది ఈ విధంగా వ్యవహరించడం పార్టీకి నష్టం వాటిలుతుందన్నారు. తాన గ్రామంలో పనులు చేస్తున్నట్లు అక్కడికి వెళ్ళి పంచాయితీరాజ్ ఏఇ సూరిబాబును ఇక్కడ పనులు ప్రారంభించే ముందు ఎందుకు సమాచరం ఇవ్వలేదని ప్రశ్నించడం జరిగిందన్నారు. ఈ పనలు తులసీబాబు, దానేటి సన్యాసిరావుకు అప్పగించడం జరిగిందని తెలిపారన్నారు. తన గ్రామంలో తులసీబాబు, మాజీ ఎమ్మెల్యే రావిల పెత్తనం ఏమిటన్నారు. పైగా అధికారులు జిఎస్‌టి ఉన్న వారికే పనులు అప్పగిస్తామాని కుంటిసాకులు చూపిస్తు, కాంట్రాక్టర్ సన్యాసిరావుకు తనకు సంబ్బందం లేకుండా ఏలా అప్పగిస్తారన్నారు. టిడిపి పార్టీ స్థాపించన నాటి నుండి నేను టిడిపిలోనే ఉన్నానని నేను ఏనాడు పార్టీ మారిన వ్యక్తిన కూడ కాదన్నారు. అలాంటి నాకు టిడిపి అధికార నాయకులు వివక్ష చూపించడం శోచనీయమన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి తీసుకు వెళ్ళి ఫిర్యాదు చేస్తానన్నారు.

# నేడు హుండీల లెక్కింపు..

గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ భీమేశ్వర స్వామి వారీ దేవస్థానము హుండీల లెక్కింపు కార్యక్రమం ఈనెల 30వ తేదీన జరుగనున్నదని కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడులు.. హుండీలను తనిఖీదారు దేవాదాయ ధర్మాదాయ శాఖ గుడివాడ వారీ పర్యవేక్షణలో మరియు భక్తుల సమక్షంలో ఈ లెక్కింపు కార్యక్రమము జరుగుతుందని గోపాల్ రావు తెలియజేశారు.

# హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష..

గుడివాడ,అక్టోబరు 29 (వార్తాప్రభ) : హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష తో పాటు ఆరువేల రూపాయలు జరిమానా విధిస్తూ గుడివాడ 11వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి సుబ్రహ్మణ్యం గారు తీర్పునిచ్చినట్లు తాలూకా పోలీసులు తెలియజేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాలూకా పోలీస్ స్టేషన్ ఐపిసి 302, 307, 326 సెక్షన్ క్రింద రిజిస్టర్ అయిన క్రైమ్ నెంబర్ 102/ 2016 కేసులో ముద్దాయి అయినా వరిగంజి జానుబాబు తండ్రి నాగేశ్వరరావు, కలవపూడి అగ్రహారం గ్రామము, గుడివాడ మండలము. తేదీ 28 వ తేదీన నిందితుడిపై నేరం రుజువు అయినందువలన యావజ్జీవ కారాగార శిక్ష విధించడమైనది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ రహమతుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో 21 మంది సాక్షులను విచారించడం జరిగింది. తెలిపిన వివరముల మేరకు.. తేది 8. 9. 2016 వ తేదీ మధ్యాహ్నం 03.30 నిమిషాలకు గుడివాడ మండలం కలవపూడి అగ్రహారంలో ముద్దాయి, ఒరిగంజి అర్జున్ రావు తో గొడవపడి ముద్దాయి తెచ్చుకున్న రాడ్డుతో అర్జున్ రావు తల పై కొట్టగా అర్జున్ రావు అక్కడే క్రింద పడిపోయాడు. భార్య కుమారి మరియు కొడుకు నాగరాజు ని రాడ్డు తో కొట్టినాడు.. ముద్దాయి కొట్టిన దెబ్బలకు అర్జున్ రావు చనిపోయినాడు గుడివాడ తాలూకు పోలీసు వారు కేసు విచారించి ముద్దాయిని కోర్టులో హాజరుపరిచినారు. ది 28. 10 .2024వ తేదీన ముద్దాయికి గుడివాడ 11వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం జడ్జిగారు జి సుబ్రమణ్యం గారు నిందితుడికి జీవిత ఖైదు మరియు 6000 రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి గారు తీర్పు ఇచ్చినారు. ఈ కేసులో సాక్షాలను పొందుపరచడంలో ప్రతిభ కనబరిచిన అప్పటి సీఐ శివాజీ రావు, ప్రస్తుత సీఐ ఎస్ ఎస్ ఎల్ ఆర్ సోమేశ్వరరావు, ఎస్సై చంటిబాబు, కోర్టు కానిస్టేబుల్ కే వి వి మోహన్ రావు లను ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ప్రత్యేకంగా అభినందించినట్లు తాలూకా పోలీసులు తెలియజేశారు.

# మమతల పందిరి సేవా సమితి కి యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ -2024




హనుమాన్ జంక్షన్, అక్టోబరు 29 (వార్తాప్రభ) : కృష్ణ జిల్లా, వీరవల్లి గ్రామానికి చెందిన లంక రమేష్ కు యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ –2024 యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియం లో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధి తెలంగాణా ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ విసి. సజ్జనార్ ఐ పి ఎస్ అందించటం జరిగింది అని క్లబ్ అధ్యక్షులు జె.బాలు తెలిపారు. ఈ సందర్భంగా జేబి బాలు మాట్లాడుతూ లంక రమేష్ మమతల పందిరి సేవా సమితి ద్వారా సమాజ సేవ చేస్తూ,దేశ వ్యాప్తంగా ఉన్న మమతల పందిరి సేవా సమితి గ్రూప్ సభ్యులని మరియు యువత ను సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తూ రక్త దాన శిబిరాలు నిర్వహించడం, వారికి రక్త దానం వైపు ప్రోత్సహించుట, అన్నదానం, వస్త్ర దానం, చలివేంద్రం, దుప్పట్లు పంపిణి, చెప్పులు పంపిణి, సామూహిక సీమంతాలు, చదువుకునే నిరుపేద పిల్లలకి ఓణీల ఫంక్షన్స్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం వంటి పలు సేవలు మరియు సమాజ సేవలో భాగస్వామ్యం చేస్తున్నందుకు గాను ఈ అవార్డు అందిచటం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రూప్ చేస్తున్న సేవలు గుర్తించి మమతల పందిరి సేవా సమితి కి ఈ అవార్డు ఇవ్వటం హర్షణీయం అన్నారు. ఈ కార్యమంలో మెడిది సుబ్బయ్య ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మేడిది వెంటేశ్వర రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మమతల పందిరి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయం అని, అలాగే గ్రూప్ సభ్యులు అందరినీ ఒకే తాటి మీద నడిపిస్తూ ఇన్ని సేవా కార్యక్రమాలు చేయడం హర్షణీయం అని అన్నారు. అలాగే గత నెల గ్రూప్ కి "సేవా నిరతి" అవార్డు రావడం ఇప్పుడు నేషనల్ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. అలాగే గ్రూప్ అడ్మిన్ టీం మరియు సభ్యుల సహకారం తో ఇలాంటి అవార్డులు ఎన్నో మరెన్నో ఈ మమతల పందిరి గ్రూప్ నీ వరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.

# బాణాసంచా షాపుల ప్రదేశాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్పీ



పెడన,అక్టోబరు 29 (వార్తాప్రభ) : దీపావళి ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా, బాణాసంచా దుకాణాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా, అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. పెడనలో గుడివాడ వెళ్ళు బైపాస్ రోడ్డు వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. బాణాసంచా దుకాణాలు వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించి అత్యవసరంగా ప్రమాదాలు నివారించేందుకు తగిన నీటి వనరులు ఉండేలా మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్లను సిద్ధంగా ఉంచాలని, ప్రతి దుకాణం వద్ద వాటర్ డ్రమ్ము, మట్టి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఇంజన్లు, అగ్నిమాపక పరికరాలతో సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య పరిస్థితి ఎదుర్కునేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. సమీప కరెంటు పోల్స్ నుండి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు సిబ్బందిని విధుల్లో ఉంచాలన్నారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. బందరు ఆర్డీఓ కే స్వాతి మున్సిపల్ కమిషనర్ కె గోపాల్ రావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం తాసిల్దారు అనిల్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# చలపతి విజయవర్ధన్ రావులను విడుదల చేయాలి

- జీవిత ఖైదీల విడుదల సాధన సమితి డిమాండ్
- సచివాలయంలో ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు



అమరావతి,అక్టోబరు 29 (వార్తాప్రభ) : మూడు దశాబ్దాలుగా జీవిత ఖైదీ కఠిన కారకార శిక్ష అనుభవిస్తున్న 1993 చిలకలూరిపేట బస్సు దహనం కేసులో నిందితులు సాతులూరి చలపతిరావు విజయవర్ధన్ రావులను మానవతా దృక్పథంతో ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసి రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం జనవరి 26 సందర్భంగా స్వేచ్ఛ జీవితం ప్రసాదించి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జీవిత ఖైదీల విడుదల సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ పెద్దలను ప్రభుత్వ ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాతులూరి చలపతిరావు సతీమణి రమణమ్మ, సీనియర్ జర్నలిస్ట్, సాధన సమితి కన్వీనర్ రంగావజుల భరద్వాజ, విముక్తి చిరుతల కక్షి రాష్ట్ర అధ్యక్షులు బాస మాసపత్రిక ఎడిటర్ ఎం జె విద్యాసాగర్, సామాజిక కార్యకర్త ఎస్ ఎన్ భగత్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నాగార్జున రెడ్డి, అడ్వకేట్ వి.పవన్ కుమార్, భీమ్ సేన నీలాంబరం తదితరులు ఉన్నారు.

**పరిశీలిస్తున్నాం:హోం మంత్రి అనిత..** లిమంగళవారం విజయవాడలో రాష్ట్ర హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారిని జీవిత ఖైదీల విడుదల సాధన సమితి హోం మంత్రి నివాసంలో కలిసి చలపతి విజయవర్ధన్ రావులను విడుదల కొరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ విషయమై హోం మంత్రి స్వయంగా మాట్లాడుతూ ఈ విషయమై ప్రభుత్వంలో ఇప్పటికే చర్చ జరుగుతున్నదని ఈ అంశము పై ప్రభుత్వ పెద్దలు తో పాటు ముఖ్యమంత్రి వారి వద్ద కూడా చర్చ జరుగుతున్నదని ఆమె తెలిపినట్లు సాధన సమితి కన్వీనర్ భరద్వాజ తెలిపారు.

# మానవత్వంతో స్పందించి మృతుల కుటుంబానికి అన్ని విధాల అండగా నిలిచిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

- మంత్రి పార్థసారథి స్పందనతో ఘటన రోజే మట్టి ఖర్చుల నిమిత్తం మృతుల కుటుంబానికి దక్కిన తక్షణ సహాయం ..
- 24గంటల వ్యవధిలోనే బాధితుల కుటుంబానికి లభించిన మరో ఆర్థిక సహాయం
- భావోద్వేగానికి గురైన బాధిత కుటుంబం - కొండంత అండగా నిలిచిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మృతుల కుటుంబ సభ్యులు



ఏలూరు/నూజివీడు,అక్టోబరు 29 (వార్తాప్రభ) : ఏలూరు జిల్లా నూజివీడు మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు భార్యాభర్తలు మరణించిన ఘటనలో మృతుల కుటుంబ సభ్యులకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి చొరవతో 24 గంటల వ్యవధిలోనే విజయ డైరీ సంస్థ ద్వారా రూ.2.50 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేసి అండగా నిలబడటం పట్ల బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పార్ధ సారథి కృతజ్ఞతలు తెలిపారు. పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొండా రామారావు, ప్రశాంతి దంపతులు తమ పశువులను నీటి కోసం శనివారం సమీప చెరువులోకి తీసుకు వెళ్ళగా, వాటి కోసం చెరువులోకి దిగి భార్యా భర్తలు ప్రమాద వశాత్తు మృతి చెందారు. అయితే ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి వెంటనే తన కార్యాలయ సిబ్బందిని, అటు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఘటన ప్రాంతానికి చేరుకుని సహాయ చర్యలు పర్యవేక్షించాలని ఆదేశించారు. అయితే దురదృష్టవాత్తు భార్య భర్తలు మృతి చెందారు అని తెలికి, జరిగిన సంఘటన పట్ల మంత్రి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబానికి తక్షణ సహాయం కింద ప్రమాదం జరిగిన రోజే రూ.25,000/- రూపాయలను మట్టి ఖర్చుల నిమిత్తం భాదితా కుటుంబానికి మంత్రి పార్ధ సారథి వ్యక్తిగతంగా అందించేలా ఏర్పాటు చేసి అండగా నిలిచారు. తన కార్యాలయం ప్రత్యేక అధికారి ప్రకాశరావు తో పాటు తెలుగు దేశం పార్టీ నాయకులు,ఉమ్మడి కృష్ణా జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగడి.కృష్ణ తదితరులను వెంటనే సంఘటన స్థలానికి పంపించి మృతుల కుటుంబాలకు అవసరమైన సహాయక చర్యలు వ్యక్తిగత సిబ్బందితో అందించారు. ప్రభుత్వం తరపున కూడా అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా ప్రమాద ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే విజయ డైరీ సంస్థ ద్వారా మరో రూ.2.50.లక్షల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడంతో మృతుల కుటుంబ సభ్యులు వారి బంధువులు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. తన నియోజక వర్గ ప్రజలకు కష్టం వస్తె సొంత కుటుంబ సభ్యులుగా భావించి మృతుల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలిచిన మంత్రి పార్థసారథి చూపిన మానవత్వం పట్ల బాధిత కుటుంబ సభ్యులు, సన్నిహితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చందు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి యు కె టీ విద్యార్థులకు, నున్న పవర్ గ్రిడ్ వారిచే "కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ (సమగ్రత సంస్కృతితో దేశ సమృద్ధి )" అనే అంశంపై వక్తృత్వ పోటీ

- సమగ్రత సంస్కృతిని పెంపొందించడానికి చేతులు కలపండి
- నైతిక విలువలను సమర్థించేలా విద్యార్థులను ప్రేరేపించడం లక్ష్యంగా
- విద్యార్థులలో సమగ్రత మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వం, సంస్కృతిని పెంపొందించడానికి







నూజివీడు,అక్టోబరు 29 (వార్తాప్రభ) : రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (RGUKT), నున్న లోని కేంద్ర ప్రభుత్వ సంస్థ ఐనా పవర్‌గ్రిడ్ అధికారులతో కలిసి మంగళవారం నాడు "కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రోస్పెరిటీ (సమగ్రత సంస్కృతితో దేశ సమృద్ధి)" అనే అంశంపై వక్తృత్వ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా దేశం యొక్క అభివృద్ధి మరియు శ్రేయస్సుకు దోహదపడే సమగ్రత మరియు నైతిక విలువలను సమర్థించేలా విద్యార్థులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశ నిర్మాణంలో సమగ్రతను మరియు దాని ప్రాముఖ్యతను పెంపొందించడంపై విద్యార్థులు తమ ఆలోచనలను వ్యక్తీకరించడానికి ఈ పోటీ వేదికను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల నుండి పాల్గొన్న విద్యార్థులు వారి వక్తృత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ పోటీలో విద్యార్థులు – వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో సమగ్రత యొక్క ప్రాముఖ్యత – సమగ్రత మరియు పారదర్శకతను ప్రోత్సహించడంలో యువత పాత్ర – సమగ్రత సంస్కృతిని పెంపొందించడానికి సవాళ్లు మరియు పరిష్కారాలు – అకాడెమియా మరియు పరిశ్రమకు చెందిన ప్రముఖులు పాత్ర పై వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ....ఈ ఈవెంట్ ద్వారా విద్యార్థులలో సమగ్రత మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వం, సంస్కృతిని పెంపొందించడానికి ఉపయోగ పడుతుందాన్నారు. ఈ సందర్భంగా నున్న పవర్‌గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ కే. నాగ మోహన్ రావు మాట్లాడుతూ....సంపన్నమైన దేశానికి సమగ్రత పునాది అని మేము విశ్వసిస్తాము మరియు యువతరంలో ఈ విలువలను పెంపొందించడం చాలా అవసరం అని తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు, నున్న పవర్ గ్రిడ్ సినియర్ జనరల్ మేనేజర్ కే. నాగ మోహన్ రావు, డెప్యూటీ మేనేజర్ శివ నాగేశ్వరావు, ఆర్ జి యు కె టీ అధికారులతో కలిసి....మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి యు కె టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్, నున్న పవర్‌గ్రిడ్ సినియర్ జనరల్ మేనేజర్ కే. నాగ మోహన్ రావు, డెప్యూటీ మేనేజర్ శివ నాగేశ్వరావు, ఏవో డాక్టర్ బి. లక్ష్మణరావు, డీన్ అకాడమిక్స్ ఎన్. రత్నాకర్, అసోసియేట్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ బి. జ్యోతిలాల్ నాయక్, న్యాయ నిర్ణీతలు డాక్టర్ డి. నాగార్జున దేవి, డాక్టర్. వేణుగోపాల్, డాక్టర్. ఎల్. రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188